ప్రజాశక్తి

శుక్రవారం 9 ఆగస్టు 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా







ఉయ్యూరులో నివాళులర్పిస్తున్న నేతలు హరిబాబు, శివనాగేంద్రం, రాజేష్ తదితరులు

ఉధృతంగా కృష్ణమ్మ

- పరీవాహక ప్రాంతాల్లో అప్రమత్తం
- బ్యారేజి వద్ద ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో 3,10,088 క్యూసెక్కులు
- పడవలు నిలిపివేత
- హెచ్చరిక బోర్డులు ఏర్పాటు
- సమీప గ్రామాల్లో ముందు జాగ్రత్తగా రెవెన్యూ సిబ్బంది ఏర్పాటు
- తిరువూరు వద్ద నిలిచిన రాకపోకలు
- కళకళలాడుతున్న చెరువులు

ప్రజాశక్తి - కంచికచర్ల, జగ్గయ్యపేట, విజయవాడ, విజయవాడ అర్బన్ : కృష్ణానదికి పెద్ద ఎత్తున వరద ప్రవాహం రావడంతో నదీ పరీవాహక ప్రాంతాల్లో అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్త్యేశ్వరపురం, రావిరాల, వేదాద్రి గ్రామాల వద్ద ముందు జాగ్రత్త చర్యగా రెవెన్యూ సిబ్బందిని నియమించారు. అలాగే వేదాద్రి, ముక్త్యేశ్వరపురం గ్రామాల వద్ద పడవలను నిలిపివేశారు. నదిలో ప్రజల రాకపోకలను కూడా నిషేధిస్తూ ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. నదికి నీటి ప్రవాహం భారీ స్థాయిలో ఉన్నందున ప్రజలు నదివైపు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విఆర్‌ఒలను ఆదేశించారు. సమీప గ్రామాల వద్ద పోలీస్ సిబ్బందిని కూడా ఏర్పాటు చేశారు. ప్రకాశం బ్యారేజి దిగువన కూడా లంక గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. అలాగే వర్షాల కారణంగా ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో చెరువులు, కుంటలు నిండు కుండలను తలపిస్తున్నాయి. గురువారం ఉదయానికి పూర్తిగా నిండి కళకళలాడుతున్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలంలోని



తిరువూరు మండలం చౌటపల్లి- జి.కొత్తూరు ప్రధాన రహదారి అలుగుపై ప్రవహిస్తున్న వరదనీరు



నక్కలవాగు, తోళ్లవాగు, లక్ష్మయ్య వాగు, కూచి వాగుకు భారీఎత్తున వదర చేరింది. తోళ్లవాగు, నక్కలవాగు ప్రవిహానికి కంచికచర్లలో జాతీయ రహదారి పక్కన గల కంచలమ్మ చెరువు పూర్తిగా నిండి జలకళను సంతరించుకుంది. పేరకలపాడు చెరువు పూర్తిగా నిండింది. తెలంగాణలోని ఖమ్మం జిల్లా జమలాపురం నుండి ఎన్‌టిఆర్ జిల్లా వీరులపాడు మండలం పెద్దాపురం, అల్లూరు, జుజ్జూరు, కంచికచర్ల మండలం గొట్టుముక్కల మీదుగా వచ్చే ఏనుగుగడ్డ వాగు ప్రవాహానికి పరిటాల చెరువు పూర్తిగా నిండింది. తిరువూరు మండలం చౌటపల్లి- జి.కొత్తూరు ప్రధాన రహదారి అలుగుపై వరదనీరు ప్రవహిస్తోంది. దీంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు విజయవాడతోపాటు పలు ప్రాంతాల్లోని నివాసాల్లోకి వర్షం నీరు చేరింది. ముఖ్యంగా పటమట పిఅండ్ టి కాలనీ 3, 2వ రోడ్డులో పలు అంతర్గత రోడ్లు జలమయమయ్యాయి.

ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో 3,10,088 క్యూసెక్కులు

కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. ఎగువ నుండి వస్తున్న (మిగతా 2లో)

బుద్ధదేవ్‌కు నేతల ఘన నివాళి

ప్రజాశక్తి - మైలవరం, ఉయ్యూరు : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం జాతీయ నాయకులు బుద్ధదేవ్ భట్టాచార్యకు పలువురు నేతలు నివాళులర్పించారు. మైలవరం, ఉయ్యూరుల్లో గురువారం జరిగిన సంతాప సభల్లో ఆయనకు నివాళులర్పించారు. కృష్ణాజిల్లా ఉయ్యూరులోని శ్రామిక భవనంలో బుద్ధదేవ్ చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం.హరిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కె.శివనాగేంద్రం, మండల నాయకులు బి.రాజేష్, బి.కీర్తి, గిద్దలూరు కోటేశ్వరరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా మైలవరంలోని సిపిఎం మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆర్.రమేష్ బాబు, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, ముఠా కార్మికులు మరేశ్వరావు, చెన్నారావు, వెంకటేశ్వరరావు, శ్రీను, చరణ్, మధు, చిన్నబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం నేతలు మాట్లాడుతూ, బుద్ధదేవ్ భట్టాచార్య మృతి సిపిఎంకు తీరని లోటన్నారను. కార్మిక, కర్షకవర్గ నేతగా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ప్రజలకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. మచ్చలేని నాయకునిగా, ఆదర్శవంతమైన కమ్యూనిస్టు ముఖ్యమంత్రిగా పేరుపొందిన మహానేత బుద్ధదేవ్ అని అన్నారు.



మైలవరంలో నివాళులర్పిస్తున్న నేతలు రమేష్‌బాబు, సుధాకర్

జూదం జోరు

ఎవరి వాటాలు వారివే !

ప్రజాశక్తి - గన్నవరం : బాపులపాడు మండల కేంద్రమైన హనుమాన్ జంక్షన్‌లో ఆర్గనైజింగ్ పేకాట జూదం సాగుతోంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన జూదం టిడిపి ప్రభుత్వంలోనూ కొనసాగుతోంది. ప్రభుత్వాలు మారినా జూదరుల అజెండా ఒకటే అన్నట్లుగా ఉంది. పోలీసుల కనుసన్నల్లోనే ఇది సాగుతుందనే విమర్శలు ఉన్నాయి. మామూళ్ల మత్తులో పోలీస్ శాఖ ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికార కూటమి నేతలకు వారి చినబాస్ నుంచి గ్రీన్‌సిగ్నల్ రావడంతో పేకాట కార్య కలాపాలు ప్రారంభించారని చెబుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మాట దేవుడెరుగు, పేకాట జూదం జోరుగా సాగుతోంది. పోలీసులకు రోజుకు రూ.50 వేల చొప్పున బేరం కుదిరినట్లు జూదరుల్లో చర్చ సాగుతోంది. పోలీసులకు సైతం మామూళ్లు సెట్ చేసినట్లు ఆర్గనైజర్లే చెబుతున్నారు. పోలీసుసెవరూ రారని, ధైర్యంగా వచ్చి ఆడుకోండని భరోసా ఇస్తున్నట్లు తెలుస్తోంది. పలు అపార్ట్మెంట్లు, ఇళ్లలో కూడా ఆట నడుపుతున్నారు. పేకాట శిబిరాల వద్ద ఫైనాన్సర్లు ఆటకు అవసరమయ్యే డబ్బులు సమకూర్చి, స్థానిక జూదం ఆర్గనైజర్ల కనుసన్నల్లోనే అంతా జరిగేటట్లు చేస్తున్నారు. జంక్షన్ పోలీసు సర్కిల్ పరిధిలోని ఆత్కూరు, వీరవల్లి, తెంపల్లి, మెట్లపల్లి, ఆరుగొలను గ్రామాల్లో పేకాట మూడు పువ్వులు, ఆరుకాయలుగా సాగుతోందని చెబుతున్నారు. ప్రధానంగా రహస్య ప్రదేశాల్లో, ఖాళీగా ఉన్న ఇళ్లలో, తోటల్లో ఆర్గనైజింగ్ పేకాట శిబిరాలను నిర్వహిస్తున్నారని తెలిసింది. కొంతమంది కానిస్టేబుళ్లు పేకాట శిబిరాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇందులో అధికారుల పాత్ర కూడా ఉందనే విమర్శ ఉంది. ఈ ఆటలన్నీ అధికార నేతకు అనుచరులమని చెప్పుకునే వ్యక్తుల కనుసన్నల్లో సాగుతున్నాయనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ ఆటకు స్థానిక టిడిపి ద్వితీయశ్రేణి నేతలు ఆర్గనైజర్లుగా మారారనే ప్రచారం ఉంది. అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొందరు ఆర్గనైజర్ల అవతారమెత్తి జూదరులను దోచుకుతింటున్నారు. బాపుల పాడు ప్రాంతాల్లో పేకాట జోరుగా సాగుతోంది. ఇక్కడికి గుంటూరు, ఏలూరు, నూజివీడు చుట్టుపక్కల నుంచి జూదగాళ్లు వచ్చి ఆట ఆడుతున్నట్లు సమాచారం. కొంతమంది పోలీస్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో పేకాట శిబిరాలు ఆగడం లేదు. ఒక్కొక్కరి నుంచి రూ.1000 నుండి రూ.2 వేలు వసూలు చేసి ఆటకు పంపుతున్నారు. లక్ష నుంచి 2 లక్షల రూపాయలు తీసుకురావాలని ముందే కండిషన్ పెడుతున్నట్లు తెలిసింది. ప్రస్తుతం పోలీసుల బదిలీల వ్యవహారం కొనసాగుతోంది. దీంతో అధికారులు పోస్టింగుల కోసం తిరుగుతున్నారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి సంధ్యారాణి

గిరిజనుల అభ్యున్నతికి కృషి : మంత్రి

నేడు నగరంలో సిఎం పర్యటన

ప్రజాశక్తి-విజయవాడ : గిరిజనులను ఆర్థికంగా బలోపేతం చేసి సమాజంలో సమానత్వాన్ని కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించే ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో సిఎం చంద్రబాబు పాల్గొంటున్న నేపథ్యంలో ఏర్పాట్లను గురువారం ఆమె పరిశీలించారు. ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి గిరిజన సంఘాల ప్రజాప్రతినిధులు, గిరిజనులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ కార్యదర్శి కె. కన్నబాబు, కలెక్టర్ డా. జి.సృజన, జెసి నిధి మీనా, విఎంసి కమిషనర్ హెచ్.ఎం. ధ్యానచంద్ర, ఆర్డీవో బీహెచ్. భవానీ శంకర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జె.సునీత పాల్గొన్నారు.

24, 25 తేదీల్లో క్రెడాయ్ ఆధ్వర్యాన సౌత్‌కాన్ సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కాన్ఫడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ ఆధ్వర్యంలో ఈ నెల 24, 25 తేదీల్లో సౌత్‌కాన్-2024 సదస్సు నిర్వహించనున్నట్లు క్రెడాయ్ జాతీయ కార్యదర్శి జి.రామ్ రెడ్డి తెలిపారు. గురువారం మహాత్మాగాంధీ రోడ్డులోని ఓ హోటల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ విజయవాడలోని అయాన్ కన్వెన్షన్ సెంటర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సౌత్‌కాన్- 2024ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన అనేక మంది ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు పాల్గొంటారని తెలిపారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగంలో టెక్నాలజీ షేరింగ్‌కి ఈ సదస్సు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఆళ్ల శివారెడ్డి మాట్లాడుతూ, దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాల బిల్డర్లు సౌత్‌కాన్‌లో పాల్గొంటారని చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో అమరావతి అభివద్ధి చెందుతుందని, తద్వారా విజయవాడ-గుంటూరు పెద్ద మెగా సిటీ అవ్వబోతుందని అన్నారు. సదస్సులో డబలపర్స్, కన్స్టమర్లు అందరికి ఇదో పెద్ద అవకాశమని తెలిపారు. మొదటిసారి జరిగే సౌత్ కాన్‌లో 64 అంశాలపై చర్చలు జరుగుతాయని, ఆర్కిటెక్చర్, డెవలప్‌మెంట్ వంటి అంశాలపై ప్రధానంగా చర్చిస్తామని పేర్కొన్నారు. నూతనంగా నిర్మిస్తున్న అమరావతి రియల్టర్లకు ఈ సదస్సు ఉపయోగపడుతుందని తెలిపారు. జెఎల్‌ఎల్ అనే మల్టీనేషనల్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌పై ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరామని, 24న ప్రారంభమయ్యే సౌత్‌కాన్‌లో సీఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సౌత్ కాన్-2024 బ్రోచర్‌ను క్రెడాయ్ ప్రతినిధులు ఆవిష్కరించారు. మీడియా సమావేశంలో క్రెడాయ్ నేషనల్ జాయింట్ సెక్రటరీ బి.రాజా శ్రీనివాస్, ఏపీ ప్రెసిడెంట్ వై.వి.రమణారావు, ప్రధాన కార్యదర్శి బాయన శ్రీనివాసరావు, సౌత్‌కాన్ కన్వీనర్ డి.రాంబాబు, క్రెడాయ్ సభ్యులు పాల్గొన్నారు.





సైబర్ నేరాల నియంత్రణకు బ్యాంకర్ల సహకారం అవసరం : సిపి

ప్రజాశక్తి-విజయవాడ : సైబర్ నేరాలు జరగకుండా బ్యాంకర్స్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నగర పోలీసు కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు అన్నారు. పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో కమీషనరేట్ పరిధిలోని ఆయా బ్యాంకుల అధికారులతో పోలీస్ కమిషనర్ గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. డిసిపి గౌతమి షాలి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ ఏ.సి.పి. తేజేశ్వరరావు, వారి సిబ్బందితో కలిసి పోలీస్ కమీషనరేట్ పరిధిలో సైబర్ నేరాలను అరికట్టి, ప్రజలందరిని సైబర్ సిటిజన్స్ గా తయారు చేయాలనే లక్ష్యంతో బహత్తర ప్రణాలికను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ...సమాజంలో వివిధ రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయని, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వా సైబర్ ద్వారా జరిగే నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చునని అన్నారు.సైబర్‌నేరాల నియంత్రణలో బ్యాంకర్స్ సహకారం అవసరం అని అన్నారు. సైబర్ నేరాల నివారణలో బాగంగా త్వరితగతిన విచారణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా భాదితులు బ్యాంక్ అధికారుల వద్దకు వచ్చి తన ఎకౌంటు లో తనకు తెలియకుండా డబ్బులు పోయాయని బ్యాంకుకు వచ్చి చెప్పినప్పుడు వారి డబ్బులు ఏ ఎకౌంటు కు వెళ్ళినాయో వారికి తెలియజేయాలని అన్నారు. మెయిల్ ద్వారా ఏదైనా ఎకౌంటును ఫ్రీజ్ చేసినప్పుడు ఆ డబ్బును వెంటనే రిలీజ్ చేసిన భాదితుడు, దర్యాప్తు అధికారులు చాలా ఆనందంగా ఉంటారని అన్నారు. చాలా మంది లక్షలలో మోసపోతున్నారని, వారిపట్ల మానవతాదక్పథంతో వ్యవహరించాలని అన్నారు. బాధితులకు తగిన సలహాలను అందించి పోలీస్ వారికి దర్యాప్తులో సహకరించాలని కోరారు.

ఆర్‌టిసి బస్సు ఢీకొని ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి-విజయవాడ : నగరంలోని బిఆర్‌టిఎస్ రోడ్‌లో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. బిఆర్‌టిఎస్ రోడ్డు జంక్షన్ వద్ద వాకింగ్ చేస్తున్న ఇద్దరిని ఆర్టీసి బస్సు ఢీకొట్టింది. దీంతో వారు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మృతి చెందిన వ్యక్తులు అప్పారావు, సత్తిబాబుగా పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలాన్ని గుణదల సిఐ శ్రీనివాస్ పరిశీలించారు. మృతదేహాలను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జగ్గయ్యపేట మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణానది



ఉధృతంగా కృష్ణమ్మ

(మొదటి పేజీ తరువాయి)

వరద నీటితో విజయవాడ ప్రకాశం బ్యారేజి వద్ద ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో బ్యారేజి నిండుకుండలా కనిపిస్తోంది. వరద నీటితో కళకళలాడుతోంది. ఈ దృశ్యాన్ని చూసేందుకు సందర్శకులు భారీ స్థాయిలో బ్యారేజి వద్దకు వస్తున్నారు. గురువారం రాత్రి 9 గంటల సమయానికి అందిన సమాచారం ప్రకారం...ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్‌ఫ్లో 3,10,088 క్యూసెక్కులుగా ఉంది. అదేస్థాయిలో అవుట్‌ఫ్లో ఉంది. దీనిలో 2,96,320 క్యూసెక్కుల నీటిని బ్యారేజికి చెందిన మొత్తం 70 గేట్లలో 10 గేట్లను ఎనిమిది అడుగులు, మరో 60 గేట్లను ఏడు అడుగుల మేర ఎత్తి దిగువకు పంపుతున్నారు. 13,768 క్యూసెక్కుల నీటిని ప్రధాన కాల్వలకు విడుదల చేస్తున్నట్లు బ్యారేజి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కృష్ణారావు తెలిపారు. ఈ వరద క్రమంగా పెరిగే సూచనలు ఉన్నాయని ఆయన వివరించారు. బ్యారేజి వద్ద ఉదయం 11.30 గంటలకు ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో 3,02,046 క్యూసెక్కులుగా ఉంది.

'జయహో భారత్..' పోస్టర్‌ను ఆవిష్కరించిన డిఇఒ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు

ప్రజాశక్తి - విజయవాడ : నగరానికి చెందిన ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో రీ క్రియేట్ త్రీడీ లైఫ్ కాస్టింగ్ వారి సమర్పణలో ఈనెల 15వ తేదీ మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో 1వ తరగతి నుంచి పీజీ వరకు చదివే విద్యార్థులకు నిర్వహిస్తున్న "జయహో భారత్.." ఆర్ట్ కాంటెస్ట్ పోస్టర్‌ను గురువారం ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు ఆవిష్కరించారు. ఈసందర్భంగా డిఇఒ సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ గుండె లోతుల్లో దాగి ఉన్న దేశభక్తిని చిత్రం రూపంలో వ్యక్త పరిచేందుకు ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ సంస్థ ఎలాంటి ప్రవేశ రుసుం లేకుండా చక్కటి అవకాశాన్ని కల్పిస్తోందన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ అధ్యక్షుడు సునీల్ కుమార్ అనుమకొండ, ప్రధాన కార్యదర్శి స్ఫూర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంపద సృష్టికి ఇంటి వద్దే వ్యర్థాలను వేరు చేసి ఇవ్వాలి : విఎంసి కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ : ఇళ్లల్లోని వ్యర్థాలను ఇంటి వద్దనే విభజించి, కార్పొరేషన్ శానిటేషన్ వర్కర్లకు ఇవ్వాలని, తద్వారా వ్యర్థాల నుండి సంపద సష్టించవచ్చని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఆయన అజిత్ సింగ్ నగర్‌లోని విజ్ఞాన కేంద్రం, గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ (ఎక్సెల్ ప్లాంట్) ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా ఆర్‌ఆర్‌ఆర్ విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో జరిగే వ్యర్థపదార్థాల నిర్వహణ, వ్యర్థ పదార్థాల నుండి ఉపయోగపడే వస్తువుల తయారీని పరిశీలించారు. ఈకార్యక్రమంలో విఎంసి అదనపు కషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) కే.వి సత్యవతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, వెంకటేశ్వర రెడ్డి, ఏఎస్ఎన్ ప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్ పాల్గొన్నారు.



గొలుసు, బైక్ దొంగతనాల కేసుల్లో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-విజయవాడ : చైన్ స్నాచింగ్, బైక్, లాప్టాప్‌లను దొంగిలించిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి సుమారు 80 గ్రాముల బంగారు ఆభరణాలు, ఐదు లాప్టాప్‌లను, ఎనిమిది ద్విచక్ర వాహనాలు కలిపి మొత్తం సుమారు రూ.11 లక్షలు విలువైన దొంగసొత్తును స్వాధీనం చేసుకున్నారు. క్రైమ్ ఎసిపి స్రవంతి రాయ్ పర్యవేక్షణలో సిసిఎస్ ఇన్స్పెక్టర్లు, వారి సిబ్బందితో కలిసి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి అనుమానితుల కదలికలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడంతో నిందితులను పట్టుకోగలిగారు. సిసిఎస్ బందానికి రాబడిన సమాచారం మేరకు లా అండర్ ఆర్డర్ సిబ్బంది సహకారంతో ఈనెల 7వ తేదీ సాయంత్రం కష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ సమీపంలో అనుమానంగా తిరుగుతున్న ఓ వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించారు. గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన దేవళ్ళ గోపిగా గుర్తించారు. గత నెలలో కష్ణలంక, అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చైన్ స్నాచింగ్‌లు చేసి వాటిని గురువారం అమ్ముకోవడానికి విజయవాడ వచ్చాడు. దీంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ కేసులకు సంబంధించిన సుమారు 80 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాదీనం చేసుకుని, అరెస్ట్ చేశారు. బైక్ దొంగతనాలపై సిసిఎస్ బందానికి వచ్చిన సమాచారం మేరకు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక గుడి సమీపంలో ఏ.కొండూరు గ్రామానికి చెందిన దారవతు దుర్గా ప్రసాద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. అతని వద్ద నుండి ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాలలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగిలిచిన ఎనిమిది బైక్‌లను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశారు. విద్యార్థులు నివాసం ఉండే ఇల్లు, హాస్టల్లో ప్రవేశిస్తూ వారు ఉపయోగించే లాప్ టాప్‌లను దొంగిలిచే విజయవాడ వై.ఎస్.ఆర్.కాలనీ జక్కంపూడికి చెందిన నల్లిబోయిన నాగబాబు అనే వ్యక్తిని బెంజిసర్కిల్ సమీపంలో అదుపులోకి తీసుకుని విచారించి అతని వద్ద నుండి పలు ప్రదేశాల్లో దొంగిలించిన ఐదు లాప్‌టాప్ లను, ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశారు. ఈ కేసుల్లో రికవరీ చేయబడిన బైకుల్లో ఎటువంటి ఫిర్యాదులు లేనందున వాటిని స్టేషన్‌లో భద్రపరిచారు. సదరు బైకులను పోగొట్టుకున్న వ్యక్తులు తగిన ఆధారాలతో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ : స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం నిర్వహించే ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో వస్తున్న సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ జి.సజన, పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఇతర అధికారులు సమీక్షించారు. గురువారం తుమ్మలపల్లి కళాక్షేత్రాన్ని పరిశీలించి సభా వేదిక ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరక్కుండా చేపడుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.



సిఎం చంద్రబాబుకు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందిస్తున్న వ్యవసాయ శాఖ కమిషనర్ ఎస్.డిల్లీరావు

సిఎంను కలిసిన వ్యవసాయ శాఖ కమిషనర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : సచివాలయంలో గురువారం వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలపై నిర్వహించిన సమీక్షా సమావేశానికి హాజరైన సందర్భం గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును వ్యవసాయ శాఖ కమిషనర్ ఎస్.ఢిల్లీరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు పూల మొక్కను అందజేశారు.

ఎంకె బేగ్ స్కూల్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లోని ఎంకె బేగ్ మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్‌గా టి.సంధ్యారాణి, వైస్-ఛైర్మన్‌గా డి.నాగరాజు, 13 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్లు స్కూల్ హెచ్‌ఎమ్, కమిటీ కన్వీనర్ ఎమ్.ఎస్. ఇమామ్ బాషా తెలిపారు.



వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రాత్రి వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న

విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి

విద్యా శాఖ అధికారికి ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాత్రి 8 గంటలకు వరకు ప్రత్యేక తరగతుల నిర్వహిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా విద్యాశాఖ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వి.మనోహర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన మచిలీపట్నం, జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఒక పాఠశాల కూడా విద్యా శాఖ ఉత్తర్వులు అమలు చేయడం లేదన్నారు. ఉదయం 7:45 నుండి రాత్రి 8 గంటలకు వరకు ప్రత్యేక తరగతుల పేరుతో క్లాసులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రైవేట్ అండ్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి ప్రత్యేక తరగతులు పేరుతో సాయంత్రం 8 గంటల వరకు తరగతులు నిర్వహించడం ప్రతి సంవత్సరం పరిపాటిగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో అటువంటి పాఠశాలలను గుర్తించి వాటి గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు .వచ్చే విద్యా సంవత్సరం నుండి అటువంటి పాఠశాలలు అడ్మిషన్లు చేసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదవ తరగతి సిలబస్ మారింది అనే పేరుతో ఆ సిలబస్ చాలా ఎక్కువగా ఉందనే పేరుతో ప్రైవేట్ అండ్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రత్యేక తరగతులు, రెండో శని, ఆదివారాల్లో పాఠశాలలు నిర్వహిస్తున్నామని కొంతమంది యాజమాన్యాలు అంటున్నాయని. కానీ ఇవే సిలబస్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా అమలవుతుందని. కాబట్టి విద్యార్థులకు చదువు పై ఆసక్తిని కలిగించే విధంగా బోధన పద్ధతులను అనుసరించాలని ఇవేమీ చేయకుండా 365 రోజులు పాఠశాలలను నిర్వహించడం ద్వారా ఆదివారం తరగతులు నిర్వహించడం ద్వారా చదువు రాదన్నారు. కాబట్టి ఇప్పటికైనా విద్యార్థులకు చదువు నేర్పించే పాఠశాల యాజమాన్యాలు తాము సక్రమంగా ప్రభుత్వం నిబంధనలు పాటించడం ద్వారా విద్యార్థులకు కూడా ప్రభుత్వ నిర్ణయాలను పాటించాలని అవగాహన కలుగుతుందని ,అలా కాకుండా ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించడం ద్వారా విద్యార్థులకు మీరు పరోక్షంగా ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించ వచ్చునే ఆలోచనను కల్పిస్తున్నారన్నారు. దీనితో పాటుగా విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా అధిక ఫీజులు, స్పెషల్ ఫీజులతో పాటుగా అధిక ధరలకు యూనిఫారంలు, నోట్ పుస్తకాలు, టెస్ట్ పుస్తకాలు విక్రయిస్తే ఒక్క చోట పట్టుకున్న దాఖలాలు లేవన్నారు. ఏవైతే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఉన్నాయో కనీస మౌలిక వసతులు లేకోకుండా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలను గుర్తించాలని, వాష్రుమ్స్ గురించి డ్రింకింగ్ వాటర్ సదుపాయాలు లేకుండా అనేక ప్రైవేట్ అండ్ కార్పొరేట్ విద్యా సంస్థలు నడుస్తున్నాయని, వాటి మీద చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. టీచింగ్ బీడీ చేసిన అధ్యాపకులు లేకుండా ఇంటర్ డిగ్రీ పాసైన వ్యక్తులతోనే టీచింగ్ చేపించడం ఎంతవరకు సబబో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కీర్తి తదితరులు పాల్గొన్నారు.

కోడూరు తహశీల్దార్‌గా శ్రీనునాయక్

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు మండల తహసిల్దార్ గా బి.శ్రీనునాయక్ గురువారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న టి.శ్రీనివాసరావు అల్లూరి సీతారామరాజు జిల్లాకు బదిలీపై వెళ్లగా శ్రీనునాయక్ కోడూరు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీ నాయకులు తాసిల్దార్‌కు స్వాగతం పలికారు.



కంకిపాడు సిఐగా మురళీకృష్ణ

ప్రజాశక్తి-కంకిపాడు: కంకిపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జె.మురళీకృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో విజయవాడ కమిషనరేట్లో, ఇబ్రహీంపట్నం, పెనమలూరు తదితర ప్రాంతాలలో విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయనకు ఎస్ఐ సందీప్ పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా స్వాగతించారు.



కలెక్టర్‌ను కలిసిన ఎస్ఇ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జలవనరుల శాఖ ఎస్ఈగా నూతనంగా నియమితులైన పి.గంగయ్య గురువారం జిల్లా కలెక్టర్‌ను వారి బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఇప్పటి వరకు జలవనరుల శాఖ ఎస్ఈగా విధులు నిర్వహించిన ప్రసాద్‌ను ప్రభుత్వం సరెండర్ చేసింది. నూతన ఎస్ఈగా పి.గంగయ్య ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన కలెక్టర్‌ను కలిసిన అనంతరం బాధ్యతలు స్వీకరించారు.



92 మందికి ఆరోగ్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని అంగలూరులో 104 వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ శిబిరంలో 92 మంది రోగులకు డాక్టర్ యశస్విని వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత గురించి దోమల వల్ల వ్యాపించే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ, హెలెన్ తదితరులు పాల్గొన్నారు.

జిఒ 117ను ఎత్తేయాలి : విద్యాసాగర్

ప్రజాశక్తి-గన్నవరం: అధికారంలోకి వస్తే పాఠశాలల విలీనం (3, 4, 5 తరగతులను హైస్కూల్లో కలపడం) జిఒ 117ను ఎత్తేస్తామని మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి దేవరపల్లి విద్యాసాగర్ కోరారు. గురువారం గన్నవరంలో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. పని సర్దుబాటు పేరుతో పది మందిలోపు విద్యార్థులు గల ప్రాథమిక పాఠశాలలను మూసివేయాలని పాఠశాల విద్యాశాఖ ఆలోచించడం మంచిది కాదని వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. స్కూల్ అసిస్టెంట్లను ప్రధానోపాధ్యాయులుగా, సెకండరీ ఉపాధ్యాయులను స్కూల్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతులు కల్పించిన తర్వాతే పని సర్దుబాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.ఆనంద్ కుమార్, ఆర్ ఆనంద్ కుమార్, సిహెచ్ కృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు బి.శ్రీధర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు డి సురేష్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు సముచిత స్థానం

ప్రజాశక్తి-గన్నవరం: రేషన్ డీలర్లకు సముచిత స్థానం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు రాష్ట్ర రేషన్ డీలర్స్ సమాఖ్య అధ్యక్షులు దివి లీలా మాధవరావు అన్నారు. గురువారం కృష్ణాజిల్లా రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గన్నవరం తాహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాధవరావు మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ సమీక్ష సమావేశంలో రేషన్ సరుకుల పంపిణీ రేషన్ డీలర్స్ ద్వారానే పంపిణీ జరిపిస్తామని సిఎం ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా నాయకులు అప్పారావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో రేషన్ డీలర్ల వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు కస్తూరి అప్పారావు, అధ్యక్షులు ఖాశీం, మండల అధ్యక్షులు ఎన్వి సాయికృష్ణ, బాపులపాడు అధ్యక్షులు ఎ.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



164 మంది రక్తదానం

ప్రజాశక్తి-ఉంగుటూరు

రక్తదానం ప్రాణదానంతో సమానమని తేలప్రోలు ఉషా రామా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్ అన్నారు. గురువారం ఎన్ఎస్ఎస్ విభాగం, జిఎస్‌టి, అమెరికన్ కేన్సర్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 164 మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాశాల ఆధ్వర్యంలో రెండు పర్యాయాలు రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీని ద్వారా విద్యార్థి దశ నుంచే సేవా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ప్రోత్సాహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తులసి రాం, సెంట్రల్ జిఎస్‌టి సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీహరి బాబు పాల్గొన్నారు.

ఎంపెడా సభ్యునిగా ఎంపి బాలశౌరి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఎంపెడా) సభ్యుడిగా మచిలీపట్నం ఎంపీ బాలశౌరి ఎన్నికయ్యారు. ఈ పదవికి తొలుత ఐదుగురు పోటీపడగా ముగ్గురు వైదొలగడంతో కేరళకు చెందిన ఎంపీ హిబీ ఇడెన్ (ఐఎన్‌సి), బాలశౌరి బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేంద్ర వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో పనిచేసే ఎంపెడా విభాగానికి సభ్యుడిగా ఎన్నికైన బాలశౌరికి పలువురు అభినందనలు తెలిపారు.

13న గుడ్లవల్లేరు మండల సమావేశం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 13వ తేదీ మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందని ఎంపీడీవో డి.కృష్ణవేణి తెలిపారు. ఎంపీపీ కొడాలి సురేష్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు సమగ్ర నివేదికతో హాజరుకావాలని ఆమె కోరారు.

యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

కెయు ఉపకులపతి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కొత్తగా స్టార్టప్ కంపెనీలు స్థాపించేందుకు ముందుకు వచ్చే యువ పారిశ్రామికవేత్తలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఆర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇన్డో-యుఎస్ ప్రైవేటు, పబ్లిక్ పార్టనర్ షిప్ అనే అంశం పై కష్ణా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అతిథి ఉపన్యాసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంజినీరింగ్ , రసాయన శాస్త్ర విభాగం విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కష్ణా విశ్వవిద్యాలయం లో ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఇంజినీరింగ్ కళాశాల సిబ్బందిని అభినందించారు. కష్ణా విశ్వవిద్యాలయం రేక్టార్ ఆచార్య ఎం వి బసవేశ్వర రావు మాట్లాడుతూ న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తిలో మనం ఎక్కడ ఉన్నాం అనే ప్రశ్నకు సమాధానం ఇలాంటి కార్యక్రమాల ద్వారా తెలుసుకోవచ్చన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు మాట్లాడుతూ ఆయా రంగాల్లో నిపుణులైన వ్యక్తుల ఉపన్యాసాల ద్వారా భవిష్యత్ కు బాటలు వేసుకోవచ్చన్నారు. వర్జీనియా టెక్ ఇండియా న్యూక్లియర్



ఎనర్జీ కంపెనీ సిఈఓ గణపతి మైనేని అతిథి ఉపన్యాసం ఇస్తూ మన దేశంలో ఎంతో విలువైన ఖనిజ సంపద వున్నా, అంతకంటే విలువైన గాలి, నీరు లాంటి ప్రకతి ప్రసాదిత వనరులు కలుషితమై పోవడం ఆందోళన కలిగించే అంశం అన్నారు. వీటన్నింటికీ న్యూక్లియర్ ఎనర్జీ పరిష్కారం చూపుతుందన్నారు. దీనికి అయ్యే వ్యయం కూడా చాలా తక్కువ అన్నారు.తొలుత గణపతి మైనేని ని విశ్వవిద్యాలయ అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య వై కే సుందరకృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడివాడ అభివృద్ధికి ప్రణాళిక

ప్రజాశక్తి-గుడివాడ : స్కూల్ ఆఫ్ ప్లానింగ్, ఆర్కిటెక్చర్ విద్యాలయ ప్రొఫెసర్లు, నిపుణులతో విజయవాడలోని కళాశాలలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం భేటీ అయ్యారు. ఇటీవల ఆర్కిటెక్చర్ విద్యాలయ నిపుణులు గుడివాడలో నిర్వహించిన సర్వే నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్, గూగుల్ మ్యాప్స్ ద్వారా కళాశాల ప్రొఫెసర్లు, నిపుణులు ఎమ్మెల్యే రాముకు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో సుందరవంతమైన గుడివాడను రూపొందిస్తానన్నారు. వచ్చే వార్షిక ఏడాదిలో గుడివాడలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ ప్రాంతాల నుండి ఔత్సాహికులు వస్తారని, వారు వచ్చే సమయానికి క్లీన్ అండ్ గ్రీన్ గుడివాడగా పట్టణాన్ని అభివద్ధి చేస్తామన్నారు. పట్టణ విస్తీర్ణంలో భాగంగా వాటర్ పైప్ లైన్లు, డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణ అభివద్ధి పనులన్నీ ఒకేసారి జరిగేలా చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ ఎంఇ విజయదుర్గా, డిఇ ప్రవీణ్, టిడిపి నాయకులు పెద్ది శ్రీకాంత్, కామేపల్లి తులసీబాబు, అధికారులు పాల్గొన్నారు.

సంపద కేంద్రాల అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-ఉంగుటూరు

చెత్త నుండి సంపద కేంద్రాల అభివద్ధి జిల్లా డైరెక్టర్ వరప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు పంచాయితీ కార్యదర్శులకు మూడు రోజులు నిర్వహించ తలపెట్టిన శిక్షణా తరగతుల్లో వరప్రసాద్



మాట్లాడుతూ చట్టాలపై ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులు కార్యదర్శులు అవగాహన పెంపొందించుకొని గ్రామాల అభివద్ధికి చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో ముఖ్యంగా సురక్షిత మైన మంచినీరు, పారిశుధ్య సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రజారోగ్య సమస్యలు ఉత్పన్నం కాకుండా కాపాడుకోవచ్చని అన్నారు. దీనితో పాటు పెద్ద భూతంగా మారిన ప్లాస్టిక్ సమస్య పరిష్కారం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ప్లాస్టిక్ నియంత్రణ కు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి అని అన్నారు. చెత్త నుండి సంపద కేంద్రాల ను వినియోగం లోకి తీసుకురావడం ద్వారా పంచాయతీ లకు ఆదాయం పెరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వడ్లమూడి సరోజిని, ఎంపిడిఓ ఐ.మహేశ్వరరావు, ఈఓపిఆర్‌డి బాష పాల్గొన్నారు.



పుస్తకాలను పంపిణీచేస్తున్న ఎంఎల్ఎ సుజనాచౌదరి

ఉర్దూ ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజక వర్గంలోని ప్రభుత్వ కళాశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్ది ఆంగ్ల మాధ్యమం, డిజిటల్ తరగతుల అభివృద్ధికి కృషి చేస్తానని పశ్చిమ శాసన సభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) అన్నారు. గురువారం 45వ డివిజన్ కబేళా ప్రాంతంలోని, ఉర్దూ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు అందజేశారు. అనంతరం డిఐఇఒ సిఎస్ఎస్ఎన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ షేక్ అహ్మద్, అధ్యాపకులతో ముఖాముఖి చర్చించి కళాశాల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. 200 మంది విద్యార్థులు ఉన్న కళాశాలలో అధునాతన ల్యాబ్ సౌకర్యం, ఫర్నిచర్, అదనపు తరగతులను నిర్మించి కళాశాల అభివృద్ధికి సహకరించాలని సుజనా చౌదరికి ప్రిన్సిపల్ షేక్ అహ్మద్, డిఐఇఒ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కళాశాలను పరిశీలించిన అనంతరం మౌలిక సదుపాయాల కల్పన, తరగతి భవనాల నిర్మాణానికి చర్యలు, ఆంగ్ల మాధ్యమం, డిజిటల్ తరగతుల ఏర్పాటుకు కృషిచేసి విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనాన్ని కూడా అందించి కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ కళాశాలను అభివృద్ధి చేస్తానని సుజనా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, తెలుగుదేశం సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు, బిజెపి మైనారిటీ మోర్చా అధ్యక్షులు షేక్ బాజీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎమ్మెస్ బేగ్, జనసేన నాయకులు బొమ్మ గోవింద లక్ష్మి, బొమ్ము రాంబాబు, తిరుపతి అనూష, తిరుపతి సురేష్, మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్, పాల్గొన్నారు.

దుర్గమ్మకు కానుకగా వెండి ప్లేటు అందజేత

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ అమ్మవారికి మారుతీనగర్, విజయవాడకు చెందిన డి. సుదర్శన్‌రావు, కుటుంబసభ్యులు శ్రీ అమ్మవారికి కానుకగా 995 గ్రాముల బరువు గల వెండి ప్లేట్‌ను ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి బి.వెంకటరెడ్డి చేతుల మీదుగా గురువారం దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు దాత కుటుంబానికి అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించగా ఎఇఒ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

బుద్ధా వెంకన్న జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి, వన్‌టౌన్ : మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం ఉత్తరాంధ్ర ఇన్చార్జి బుద్దా వెంకన్న జన్మదిన వేడుకలు గురువారం స్థానిక చిట్టినగర్ సెంటర్లో 48వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పేరాబత్తుల రమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం బుద్దా వెంకన్న ఎంతో కష్టపడి చేస్తున్నారని అన్నారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం కోసం బుద్ద వెంకన్న , నాగుల్ మీరా సారధ్యంలో తాము కృషి చేశామని చెప్పారు. తెలుగుదేశం నాయకులు ఉప్పుడి రాము మాట్లాడారు. టిడిపి నగర నాయకులు మైలవరపు వీరబాబు, 48వ డివిజన్ టిడిపి నాయకులు మద్దినేని చెంచయ్య, ఎస్.కె. నాగూర్ , ముచ్చిపల్లి శ్రీను, ఎస్.కె సుభాని, నెర్లి పోలయ్య , తదితరులు పాల్గొన్నారు.

రూ. 5 లక్షల సహాయం



తన సోదర సమానుడు అను చరుడైన భావిశెట్టి భాను మృతికి బాధిత కుటుంబ సభ్యులకు పశ్చిమ నియోజక వర్గం టిఎన్‌టియుసి గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల రవీంద్ర చేతుల మీదుగా రూ.5 లక్షల నగదును గురువారం అందజేశారు. పశ్చిమ నియోజకవర్గం బుద్దా వెంకన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద వెంకన్న పుట్టినరోజు సందర్భంగా ఈ నగదును అందజేశారు.

జీతాల కోసం పారిశుధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - నందిగామ : జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నందిగామ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు గురువారం నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. నందిగామ మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వల్ల పారిశుధ్య కార్మికులకు వేతనాలు అందలేదని సిఐటియు నాయకులు మండి పడ్డారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నందిగామ కమిటీ ఆధ్వర్యంలో నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ నందిగామ మున్సిపల్ కార్మికులకు వేతనాలు 8న ఇంతవరకు వేతనాలు విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని వేతనాలు వేయాలని డిమాండ్ చేశారు. గతంలో కాంట్రాక్ట్ విధానం ఉన్నప్పుడు కార్మికులకు పీఎఫ్ అకౌంట్ లో సపరేట్గా ఉన్నాయని, గతంలో రెండు ఎకౌంట్లు ఉన్నాయని, ఆప్కాస్ కి వచ్చాక ఇంకో ఎకౌంటు పిఎఫ్ సపరేట్గా ఓపెన్ చేయటం జరిగిందన్నారు. కార్మికులకు పిఎఫ్ డబ్బులు తీసుకోవాలంటే మూడు అకౌంట్లో ఏ అకౌంట్ లో డబ్బులు ఉన్నాయో కూడా అర్థం కాక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఒకే పిఎఫ్ అకౌంట్గా ఉంచాలని డిమాండ్ చేశారు. ఎక్కువ మంది దళితులు పారిశుధ్య పనిలో పని చేస్తున్నారని,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద 200యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వాలని, కానీ కార్మికులకు అమలు కావటం లేదని, సంక్షేమ పథకాలు రావటం లేదని, కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తించేలా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల సహాయ కార్యదర్శి కరి వెంకటేశ్వరరావు, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సైదా, అధ్యక్షులు నరేష్, కమిటీ సభ్యులు మాణిక్యం, ప్రసాదు, నాగరాజు, రూతమ్మ, బేబీ, పిచ్చయ్య, కార్మికుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : స్థానిక ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ ఆఫీస్ ఆఫ్ ది కమిషనర్ ఆఫ్ సెంట్రల్ టాక్స్ సిజిఎస్‌టి కమిషనరేట్ గుంటూరు వారి ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విరివిగా పాల్గొని ఈ మెగా రక్తదాన శిబిరంను జయప్రదం చేశారు.



మొదటిగా ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రక్తదానం అనేది ప్రాణ దానంతో సమానమని ప్రతి వ్యక్తి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని అలా చేయడం వల్ల మనిషి చాలా ఉత్సాహంగా ఆరోగ్యవంతంగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాలు కళాశాల మేనేజ్మెంట్ వారు ఎం.ఎం.కొండయ్య కళాశాల సెక్రెటరీ డాక్టర్ మహేంద్రనాథ్ ప్రోత్సాహంతో నిర్వహించారు. సుమారుగా 62 మంది విద్యార్థులు అధ్యాపకులు రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం రెండు నుంచి మూడు కార్యక్రమాలను నిర్వహించడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్వై.రాజు మాట్లాడుతూ కళాశాలలో ఒక బ్లడ్ డొనేషన్ క్యాంప్ మాత్రమే కాకుండా హెల్త్ చెకప్ క్యాంప్, గ్రీనరీ కార్యక్రమాలు నిర్వహించడంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎప్పుడు ముందు వరుసలో ఉంటారని తెలిపారు.

నేటి నుండి పంచాయతీ సిబ్బందికి శిక్షణ

జగ్గయ్యపేట: నేటి (శుక్రవారం) నుండి 11వ తేదీ వరకు 3 రోజులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మండలంలోని చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగ్గయ్యపేట మండల ప్రజా పరిషత్ పరిధిలో గల అన్ని గ్రామ పంచాయతీలలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్.జి.ఎస్.ఏ.) 2024-25 సంవత్సరానికి రిఫ్రెషర్ (శానిటేషన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ జిపిడిపి సెక్యూరిటీ)పై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి ఎం.రమేష్ బాబు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులు (గ్రేడ్-1 నుండి గ్రేడ్ -4 లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ

జగ్గయ్యపేట : కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం కర్లపాటి పూజ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు, నిరుపేద మహిళలకు పౌష్టికాహారాన్ని అందజేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపకుల్ని, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కర్లపాటి మాట్లాడుతూ ట్రస్టు సేవలు భవిష్యత్తులో కూడా కొనసాగించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎనిమిది వేల రూపాయల విలువైన ఆహార సామాగ్రిని అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, శ్రేయస్సు సిబ్బంది లక్ష్మీ తిరుపతమ్మ, విజయకుమారి, రాజశేకర్, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం, న్యాయ విజ్ఞాన సదస్సు

జగ్గయ్యపేట : మండలంలోని బూదవాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఉచిత వైద్య శిబిరం, న్యాయ విజ్ఞాన సదస్సు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎం.శోభారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపాక సుందర్‌రావు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ టి ఎల్ నరసింహారావు, ప్రభుత్వ వైద్యాధికారి అనిల్ కుమార్, న్యాయవాదులు డి.నాగేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, ఎం.వి. ఆంజనేయులు, బి.నరసింహారావు, బి.గాంధీ, పాల్గొన్నారు.

చెత్త తొలగింపు పనులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - వీరులపాడు : వణికిస్తున్న వర్షాలు విజంభిస్తున్న దోమలు శీర్షికన గురువారం ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందించిన అధికారులు ఆ మేరకు పనులు ప్రారంభించారు. మండల అభివద్ధి అధికారి శివపార్వతి మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో డ్రైనేజీలు చెత్త కుప్పలు తొలగించే కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రోడ్లపై చెత్త వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



పాఠశాల అభివృద్ధికి వితరణ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఆ పాఠశాల ఆంగ్ల భాషోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఎం.రాంప్రదీప్ విరాళం అందించారు. గురువారం పాఠశాల నూతన విద్యా కమిటీ ఎన్నికైన సందర్భంగా విరాళం రూ.ఐదు వేల చెక్కును ఎస్ఎంసి కమిటీ సమక్షంలో ప్రధానోపాధ్యాయురాలు జి.ఆదిలక్ష్మికి అయన అందజేశారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించడానికి నగదు ప్రోత్సాహకాలు అందించడం, విద్యాభివృద్ధికి దాతలు, ఎన్ఆర్ఐలు, పూర్వ విద్యార్థులు, పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు తాము సంపాదించిన దానిలో కొంత పాఠశాల విద్యాభివృద్ధికి విరాళంగా అందించి సహకరించాలని ప్రధానోపాధ్యాయురాలు ఆదిలక్ష్మి కోరారు. స్కూల్ అభివృద్ధికి విరాళం అందించిన రామ్ ప్రదీప్‌ని విద్యా కమిటీ చైర్మన్ కె.కృష్ణవేణి, వైస్ చైర్మన్ కె.జాన్‌బాబు, పలువురు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు.

10న జాబ్ మేళా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఈనెల 10వ తేదీన శనివారం పశ్చిమ నియోజకవర్గ ఎన్డీయే కార్యాలయంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మూడువేల మంది నిరుద్యోగులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 7032399488, 6281103122 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

క్విట్ ఇండియా దినోత్సవం

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం క్విట్ ఇండియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇళ్ళ రవి మాట్లాడుతూ భారత జాతీయ స్వాతంత్ర్య ఉద్యమంలో క్విట్ ఇండియా ఉద్యమం కీలక పాత్ర పోషించినది అన్నారు. కళాశాల చరిత్ర అధ్యాపకులు ధారావతు శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పలికిన డూ ఆర్ డై (సాధించు లేదా మరణించు) అనే పిలుపుతో ఈ ఉద్యమం భారతదేశం అంతటా వ్యాపించిందన్నారు. ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎస్ కే కరీముల్లా విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు పాస్‌పోర్ట్ మేళా

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లకిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో శుక్రవారం పాస్‌పోర్ట్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఇళ్ల రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం ఉదయం 10 గంటల నుంచి కొనసాగుతుందన్నారు. పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకునేవారు స్లాట్ రుసుం కోసం రూ.1500 చెల్లించాలని, ఎస్ఎస్‌సి మార్కుల మెమో, ఆధార్ కార్డు తీసుకుని రావాలని సూచించారు.

ఫుడ్ కోర్టు ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పాత బస్టాండ్‌లో కమ్యూనిటీ హాల్ దగ్గర గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన నగేష్ ఫుడ్‌కోర్ట్‌ను సీనియర్ కమ్యూనిస్టు నాయకులు తోట భానుప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగేష్ (నాగు) మాట్లాడుతూ మా హోటల్‌లో టీ, టిఫిన్, భోజనం, వెజ్ - నాన్ వెజ్ తదితర నాణ్యత కలిగిన ఐటమ్స్ సరసమైన ధరలకు వినియోదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారేపల్లి సాయి, నగేష్ వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : పశ్చిమ ఇబ్రహీంపట్నం మసీదు రోడ్డులో మున్సిపాలిటీ తాగునీరు అందక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను తమ దృష్టికి రావడంతో మాజీ వార్డు సభ్యులు షేక్ సర్వర్ సాహెబ్ (గోరె) స్పందించి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య సౌజన్యంతో మంచినీటి కుళాయి ఏర్పాటు చేశారు. సమస్య పరిష్కారంతో స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్, స్థానిక తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చర్యలు : కలెక్టర్



ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా): స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, దీనిని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి చాంబర్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రీ కన్సెప్షన్ అండ్ ప్రీ నాటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ (పిసిపిఎన్డిటి) చట్టంపై జిల్లాస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పదవ అదనపు జిల్లా జడ్జి ఎస్ చినబాబుతో కలసి స్కానింగ్ కేంద్రాల దరఖాస్తుదారుల పత్రాలను పరిశీలించి అధికారుల నుండి వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం పట్ల సమాచారం ఉన్న జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలలో నిఘా ఉంచాలన్నారు. తనిఖీ టీములను ఏర్పాటు చేసి వారి ద్వారా తనిఖీలు నిర్వహించి చట్టాన్ని అతిక్రమించిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పదవ అదనపు జిల్లా జడ్జి ఎస్ చినబాబు మాట్లాడుతూ జనాభాలో స్త్రీ పురుష లింగ నిష్పత్తులలో వ్యత్యాసం లేకుండా ప్రజలలో క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జిల్లాలో మొత్తం 87 స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రస్తుతం కొత్తగా స్కానింగ్ రిజిస్ట్రేషన్ కోసం రెండు కేంద్రాలు, రెన్యువల్ కోసం ఐదు కేంద్రాలు, సవరణ (మోడిఫికేషన్) నిమిత్తం ఏడు కేంద్రాలు, క్యాన్సిలేషన్ కోసం నాలుగు కేంద్రాలు దరఖాస్తు చేసుకున్నారని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి వివరించారు. ఈ సమావేశంలో ఏఎస్పి ప్రసాద్, గైనకాలజిస్ట్ ఎంకెవి లక్ష్మి కుమారి, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యురాలు కారెడ్ల సుశీల తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద రక్తదాన శిబిరం



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం హిందూ కళాశాలలో సెంట్రల్ జీఎస్టి కమిషనర్ సాదు నరసింహారెడ్డి ఆదేశాల మేరకు విజయవాడ సెంట్రల్ జీఎస్టి డివిజన్, హిందూ కళాశాల యాజమాన్యం, రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కళాశాల ఆడిటోరియంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జీఎస్టీ అధికారిణి జి మంగమ్మ స్వయంగా స్వచ్ఛంద రక్తదానం చేశారు. ఇన్స్పెక్టర్ పి శివకుమార్ పర్యవేక్షణలో డాక్టర్ వసంత వీర రాఘవయ్య మరియు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది నుండి రక్త సేకరణ చేశారు. పలువురు విద్యార్థులు, జీఎస్టీ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది రక్తదానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కుటుంబరావు, జీఎస్టి అధికారులను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.



వెండి గిన్నె బహూకరణ

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి గ్రామంలోని శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి విజయవాడకు చెందిన బిట్ర పూజ పేరు మీద తండ్రి చంద్రశేఖర్ గురువారం 1.40 కిలోల బరువు కలిగిన వెండి గిన్నెను బహూకరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాణాధికారి నల్లం సూర్యచక్రధరరావు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించారు.

సిఐ, ఎస్ఐలకు సత్కారం



ప్రజాశక్తి-ఉయ్యూరు: విధినిర్వహణలో చిత్త శుద్ధితో పనిచేసి ప్రజలు, సిబ్బంది మన్ననలు పొండడం అభినంద నీయమని పమిడిముక్కల సీఐ కిషోర్ కుమార్ అన్నారు. ఉయ్యూరు పట్టణ సీఐ, ఎస్సై గా పనిచేసి బదిలీపై వెళుతున్న ఎండి హబీబ్ బాష, గణేశ్కుమార్కు పట్టణస్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేసి పుష్పగుచ్చాలు, శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పమిడిముక్కల సీఐ కిషోర్కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సర్వ సాదారణమని, విధి నిర్వహణలో అందరిని మెప్పించడం సాధ్యంకాదన్నారు. ఉయ్యూ రులో విధులు నిర్వహించిన హబీబ్ బాష, గణేశ కుమార్ తక్కువ కాలంలో సమర్ధవం తంగా పనిచేసి సిబ్బంది మన్ననలు పొందారన్నారు. కంకిపాడు సీఐ శ్రీనివాస్, పట్ట ణ ఏఎస్ఐ రమేశ్, హెడ్ కానిస్టేబుళ్ల పావులూరి రవి, వీరంకి రాము, శ్రీనివాసరెడ్డి, సిబ్బంది బదిలీపై వెళుతున్న సీఐ, ఎస్సైకు ఘనంగా వీడ్కోలు పలికారు.

బుద్ధప్రసాద్‌కు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌ను ఇరిగేషన్ ఎస్ఈపి గంగయ్య గురువారం ఆయన స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులతో బుద్ధప్రసాద్ సమావేశం నిర్వహించి కృష్ణానది వరద సాగునీటి పరిస్థితిపై చర్చించారు.



నూతన ప్రభుత్వంలో ప్రభుత్వ నిధులతో నియోజకవర్గంలో చేపట్టిన పంట కాలువలు, డ్రైనేజీ అభివృద్ధి పనులను చర్చించారు. ఈ కార్యక్రమంలో డ్రైనేజీ శాఖ ఈఈ విజయలక్ష్మి, ఇరిగేషన్ డిఈ రావెళ్ల రవికిరణ్, డ్రైనేజీ శాఖ ఇన్చార్జి డిఈఈ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎంను కలిసిన ఎస్‌పి

ప్రజాశక్తి-గన్నవరం: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్‌ని గురువారం జిల్లా ఎస్‌పి ఆర్.గంగాధరరావు గన్నవరం విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



ఘంటసాలలో విద్యుత్ అధికారుల తనిఖీ

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండలంలో విద్యుత్ వినియోగదారుల గహాలు, వాణిజ్య సముదాయాలు, ఆక్వా చెరువులపై విద్యుత్ శాఖ ఈఈ కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో విజిలెన్స్ ఈఈ కె.వెంకటేశ్వర్లు వారి సిబ్బంది 31 మంది బృందాలుగా ఏర్పడి 1608 గృహ సర్వీసులు, 77 వాణిజ్య సముదాయాలు 07 ఆక్వా సర్వీసులను తనిఖీ చేశారు. ఈ ఘంటసాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు వివరాలు తెలియజేశారు. మొత్తం 285 సర్వీసులకు అదనపు లోడు 412 కెడబ్ల్యూ మొత్తానికి రూ.8.20 లక్షలు రుసుము విధించటం జరిగిందని తెలిపారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని, విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగినట్లైతే 9440812362, 9440812363, 8331014951కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ విజిలెన్స్ తనీఖీల్లో చల్లపల్లి డిఈఈ పి.ఎస్.నాగేశ్వరరావు, ఉయ్యూరు డిఈఈ ఎం.రామకష్ణ, అవనిగడ్డ డిఈఈ ఎన్.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఘంటసాల ఏఈ పి.రవికుమార్ పాల్గొన్నారు.

గణపతి ఉత్సవ రాట ప్రతిష్ట

ప్రజాశక్తి-గుడివాడ : పట్టణంలోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్ర మహోత్సవాల ఉత్సవ రాట ప్రతిష్టని దేవాలయ అధికారి ప్రసాద్ ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఇఓ ప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబం 7 నుండి 15వ తేదీ వరకు దేవస్థానంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు ప్రతియేటా మాదిరిగానే వైభవోపేతంగా జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు కపిలవాయి గోపాలశాస్త్రి సోదరులు, దేవదయ శాఖ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఉద్యోగి నారాయణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-మోపిదేవి: రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని మచిలీపట్నం డివిజనల్ పంచాయతీ అధికారి జ్యోతిర్మయి అన్నారు. మండల కేంద్రమైన మోపిదేవిలో గల మండల విద్యాశాఖ సమావేశ మందిరంలో గురువారం పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీపీ నడకుదిటి జననీ కుమారి అధ్యక్షతన ఎండిఓ రామలింగేశ్వర రావు ఆధ్వర్యంలో ట్రైనర్ పేర్ని మాధవేంద్రరావు సర్పంచ్, కార్యదర్శులకు పంచాయతీరాజ్ చట్టాలపై అవగాహన కల్పించారు. సమావేశం ఉద్దేశాలను మాధవేంద్రరావు విపులంగా వివరించారు. మరో రెండు రోజులపాటు చట్టాలపై అవగాహన, పంచాయతీలలో లావాదేవీలపై అవగాహన కల్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. మండలంలోని అన్ని పంచాయతీలు సర్పంచ్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైనుకు కృషి చేయాలి : అఖిలపక్ష నేతలు



సమావేశంలో అఖిలపక్ష నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ

నియోజకవర్గంలో దీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని పలువురు అఖిలపక్ష నాయకులు విజ్ఞప్తి చేశారు. గురువారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన గాంధీ క్షేత్రంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈసమావేశంలో అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ దీర్ఘకాలంగా దివిసీమ ప్రజలు ఎదురుచూస్తున్న మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైన్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీకాకుళం వద్ద కృష్ణా నదిపై రెగ్యులేటర్ నిర్మించాలని, చల్లపల్లి నారాయణరావు నగర్‌లో డ్రైనేజీ, ఇతర మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అలాగే లక్ష్మీపురం గ్రామపంచాయతీ శివారు చింతలమడ గ్రామ ఎస్సీలు సాగు చేసుకుంటున్న డ్రైనేజీ భూముల సమస్యను పరిష్కరించాలని, కృష్ణా నది తీరం వెంబడి ఎస్‌సిలు సాగు చేసుకుంటున్న 2 వేల ఎకరాల భూమికి సంబంధించి ప్లీజ్ ఆధారంగా రుణ సదుపాయం కల్పించాలని, జగనన్న కాలనీలో మట్టి రోడ్లు ప్లాట్లను లివ్లింగ్ కరెంటు వాటర్ సదుపాయాలు కల్పించాలని, నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లన్నీ పునర్నిర్మించాలని, చుక్క భూములకు పట్టాలు అందరికీ ఇవ్వాలని, కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటలు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి హాస్పిటల్లో పాముకాటు యాంటీ ఇంజక్షన్ అందుబాటులో ఉంచాలని, నియోజకవర్గంలో సాగునీటి సమస్య లేకుండా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, సిపిఎం జిల్లా నాయకులు యద్దనపూడి మధు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు జన్ను జగన్, సిఐటియు నాయకులు మహమ్మద్ కరీముల్లా, రైతు సంఘం నాయకులు ఆవుల బసవయ్య, మోపిదేవి మండల కార్యదర్శి బండి ఆదిశేషు, కోడూరు కార్యదర్శి పోలా బత్తిన మోహన్‌రావు జనసేన పార్టీ నాయకులు మట్టి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు బండి రాఘవ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీర్ రిజ్వాన్ పాల్గొన్నారు.

పాటూరు రామయ్యకు సత్కారం

నిడుమోలు మాజీ ఎంఎల్ఎ పాటూరు రామయ్యను అవనిగడ్డ ఎంఎల్ఎ మండలి బుద్ధప్రసాద్ సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ నాలుగుసార్లు నియోజకవర్గం నుంచి ఎన్నికై ప్రజల సమస్యల పరిష్కారానికి రామయ్య అహర్నిశలు కృషి చేశారన్నారు. పేదల పక్షాన సిపిఎం తరపున అనేక భూ పోరాటాలు చేశారని గుర్తుచేశారు. సమావేశంలో అఖిలపక్ష నాయకులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని వాటిని అమలు చేసేలా చర్యలు తీసుకుంటానని అన్నారు.

గన్నవరం డిఎస్‌పిగా శ్రీనివాసరావు



ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం డిఎస్‌పిగా చలసాని శ్రీనివాసరావును ప్రభుత్వం నియమించింది. ఒంగోలు నుంచి ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన జయ సూర్య బదిలీపై భీమవరం వెళ్లారు. పొలిటికల్ టెన్షన్ కలిగిన డివిజన్లో పనిచేయడం పోలీస్ బాస్ లకు కొంత కష్టమే. ఇక్కడ పనిచేసిన డీఎస్పీలు అనేక విమర్శలు ఎదుర్కొన్నారు. కొత్తగా వచ్చిన శ్రీనివాసరావు ఏ విధంగా పనిచేస్తారో చూడాలి. గన్నవరం డివిజన్ పరిధిలో గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, పెనమలూరు మండలాలు ఉన్నాయి.

డ్రైన్ పూడికతీత పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరులో పట్టణంలో ప్రధాన రహదారి వెంబడి మెయిన్ డ్రైన్ పూడికతీత పను లను నరగపంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, కమిషనర్ పి.వెంకటేశ్వర రావు గురువారం పరిశీలించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డ్రైన్ల పూడిక తీత పనులు చేపట్టాలన్న ప్రభుత్వ ఆదేశాల మేర పూడిక తీతపనులు చేపట్టారు.



ప్రమాదాలకు కేంద్రాలుగా ఇసుక స్టాక్ పాయింట్లు

ప్రజాశక్తి - నందిగామ, కంచికచర్ల : నందిగామలో ఇసుక స్టాక్ పాయింట్లు ప్రమాదాలకు కేంద్ర బిందువుగా మారాయి. పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ప్రాణాలు ప్రమాదకరంగా మారాయి. ఇసుక స్టాక్ పాయింట్ల వల్ల జాతీయ రహదారిపై ఇసుక లారీలు అడ్డంగా ఉండటం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. ప్రమాదాలకు నిలయంగా మారింది. రాజకీయ నాయకులు, పోలీస్, రెవెన్యూ అధికారులు, కీసర టోల్ ప్లాజా యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఇసుక స్టాక్ పాయింట్లు ప్రమాదాలకు కేంద్రబిందువుగా మారుతున్నాయి. ప్రయాణికులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారు. ఇసుక స్టాక్ పాయింట్ వద్ద జాతీయ రహదారిపై రెండు వరుసల్లో సీరియల్ కొరకు లారీలు వేచి ఉంటున్నాయి. ఇసుక లారీల వల్ల తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. నందిగామ నియోజకవర్గంలో కీసర గ్రామంలో గల ఇసుక స్టాక్ పాయింట్ వద్ద ఇసుక రవాణా చేసేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున టిప్పర్లు వస్తున్నాయి. విజయవాడ టు హైదరాబాద్ జాతీయ రహదారిపై కీసర గ్రామ శివారులో ఇసుక స్టాక్ పాయింట్ ఉంది. ఈ నేపథ్యంలో ఇసుక రవాణా చేసేందుకు వస్తున్న లారీలు జాతీయ రహదారిపై ఒక వరుస క్రమంలో కాకుండా రెండేసి లారీలు వరుస క్రమంలో పెట్టడంతో జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముందు వెనక ఉన్న లారీని తప్పించబోయి ఒక్కసారిగా జాతీయ రహదారిపైకి ట్రాక్టర్లు లారీలు రావటంతో ప్రమాదాలు జరుగుతున్న నిర్లక్ష్యంగా అధికారులు వ్యవహరిస్తున్నారు.


ఇసుక లారీల వల్ల నిలిచిన ట్రాఫిక్

విజయవాడలోని హాస్పిటల్‌లో తన భార్యకు చికిత్స చేయించుకొని వస్తున్న కీసర గ్రామానికి చెందిన ఇద్దరు దంపతులు (శ్రీను, లలిత) రెండు వరుసల్లో ఉన్న లారీ డ్రైవర్ వెనక వైపు వస్తున్న వాహనాన్ని గమనించకుండా ఒక్కసారిగా రోడ్డుపైకి రావటంతో డివైడర్‌ని ఢీకొని గాయాల పాలయ్యారు. కీసర ఇసుక స్టాక్ పాయింట్ల వల్ల సీరియల్ కోసం లారీ డ్రైవర్లు నిత్యం గొడవ పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - వీరులపాడు : అనంతరం దాచవరం మల్నీడి పిచ్చయ్య జ్ఞాపకార్థంతో వారి మనవడు శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన నూతన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ప్రగతికి పల్లెలే పట్టు కొమ్మలు అని గాంధీ అన్నారు. గ్రామాల అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని నాడు చంద్రబాబు జన్మభూమి పేరుతో ప్రజలను కూడా అభివృద్ధిలో భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో ఇలా సమాజ సేవ చేయడానికి ముందుకు వచ్చే దాతలకు కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కే శ్రీనివాసరావు, తోట రవికుమార్ మల్లేడి మధుసూదన్ రావు వివిధ గ్రామాల నాయకులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు గురువారం ఆరోగ్య, రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం తగిన సూచనలు, సలహాలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి.శిరీష మాట్లాడుతూ ప్రతి నెలా 8, 9, 10 తేదీల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, సీజనల్ వ్యాధుల కాలం కనుక కొండపల్లి పీహెచ్ సీ పరిధిలోని గొల్లపూడి, రాయనపాడు, పైడూరుపాడు గ్రామాల్లో సచివాలయానికి రెండు టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఒక టీమ్‌గా, ఎంఎల్ హెచ్ పీలు, ఆశ వర్కర్లు మరో టీమ్‌గా యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రతిరోజు గృహ సందర్శనలు చేసి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని ప్రచారం చేస్తూ, డయేరియా, జ్వరాలు, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. జాతీయ లెప్రసీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జరిగిన ఇంటింటి సర్వేలో అనుమానితులను గుర్తించి పిహెచ్‌సిలో పరీక్షించినట్లు తెలిపారు. ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ శిరీష కోరారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు ఆదేశాలు జారీ చేశారు. మైల వరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌ని, కొండపల్లి మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా నేడు బాధ్యతలు చేపట్టిన బి.రమ్య కీర్తన విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసన సభ్యుని వారి కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్‌గా కూడా విధులు నిర్వర్తిస్తూ, కొండపల్లి మున్సిపల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఎంఎల్ఎ కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, కొండపల్లి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

ప్రజాశక్తి కంచికచర్ల : ఇసుక నిల్వ కేంద్రాల వద్ద ఆన్లైన్లో నగదు జమ చేసిన వాహనాలకే పరిమితి ప్రకారం ఇసుక లోడింగ్ చేయాలని నందిగామ ఆర్డీఓ ఎ రవీంద్ర బాబు సిబ్బందిని ఆదేశించారు. కంచికచర్ల మండలం కీసర ఇసుక నిల్వ కేంద్రం వద్ద ఇసుక లోడింగ్ విషయంలో రాజకీయ జోక్యం పెరిగి అక్రమాలు జరుగుతున్న ఆరోపణలు విదితమే. దీంతో కంచికచర్ల మండలం కిసర గ్రామం లో గల ఇసుక నిల్వ కేంద్రాన్ని గురువారం తనిఖీ చేశారు. లోడింగ్ జరుగుతున్న తీరు, వరికార్డులను తనిఖీ చేశారు.

రోడ్లు జలమయం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పటమట పి అండ్ టి కాలనీ 3, 2వ రోడ్డు నందు పలు అంతర్గత రోడ్లు అన్ని జలమయ్యాయి. దీనిపై నగర పలక సంస్థ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని పలువురు అంటున్నారు.



ప్లీనరీ సమావేశాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నందిగామ : ఆగస్టు 09,10 తేదీల్లో మైలవరం పట్టణంలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలు జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు జి.గోపీనాయక్ పేర్కొన్నారు. సమావేశాల పోస్టరును నందిగామ కె.వి.ఆర్ కళాశాలలో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి.గోపీనాయక్ మాట్లాడుతూ అధ్యయనం పోరాటం అనే నినాదంతో 'స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం' లక్ష్యాలతో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ జిల్లాలో 50 వేల సభ్యత్వం, రాష్ట్రంలో 7 లక్షలు, దేశంలో కోటి 50 లక్షలకు పైగా సభ్యత్వంతో దేశంలోనే అతి పెద్ద విద్యార్థిసంఘంగా ఉందన్నారు. మహిళలపై దాడులు, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా, కుల, మత, ప్రాంతీయతత్వ ఉద్యమాలకు వ్యతిరేకంగా పోరాడుతూ 'మా దేహం ముక్కలైనా ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం' అంటూ దేశ సమైఖ్యత, సమగ్రతల కోసం తమ అమూల్యమైన కార్యకర్తలను సైతం కోల్పోయిందన్నారు. ఎయిడెడ్ విద్యాసంస్థల పరిరక్షణ కోసం జగ్గయ్యపేట, నందిగామ, విజయవాడ, తిరువూరు



ఇతర ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జి.ఓ.నెం.77ను రద్దు చేసి అర్హులైన పిజి విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన అమలు చేయాలని, డిగ్రీలో తెలుగు మీడియం యథావిధిగా కొనసాగించాలని కోరారు. ప్లీనరీకి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుండి ప్రతినిధులు మైలవరం హాజరవుతారని, సమావేశాలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ కెవిఆర్ కళాశాల కమిటీ నాయకులు నరసింహారావు, ప్రయోధర్, వెంకటేష్, ప్రేమ్ కుమార్, విజయ్, ప్రసాద్, అభిషేక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లార్వాపై అవగాహన

ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని వెల్వడం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో భాగంగా రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి డాక్టర్ మాధవి గురువారం పాల్గొని గ్రామస్తులకు లార్వాని గుర్తించడం ఎలా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిపి షుగర్ పేషెంట్లు రోజు మంచి డైట్‌తో కంట్రోల్ చేసుకోవచ్చన్నారు. అనంతరం ఎంపీపీ స్కూల్, అంగన్వాడి సెంటర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, డాక్టర్ అరుణ, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైన్లలో పూడిక తీత

ప్రజాశక్తి - గంపలగూడెం: గ్రామంలో కచ్చా డ్రైన్లలో పూర్తిగా సిల్ట్ తీయించినట్లు టౌన్ పంచాయతీ ఇఒ జి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పడుతున్న నిరంతర వర్షాలతో దోమలు పెరిగి, ప్రజలు ఇబ్బంది పడకూడదన్న లక్ష్యంతో మురుగు కాలవల పూడికతీత ముమ్మరం చేశారు. సర్పంచ్ కోట పుల్లమ్మ ఆదేశాలతో ఈ పనులు ముమ్మరమయ్యాయి. ఇప్పటికే గ్రామంలో కచ్చా డ్రైన్లు పూర్తి చేశామని, కానీ అక్కడక్కడ కొన్ని అవంతరాలతో కొన్ని ఇబ్బందులు ఉన్నట్లు ఈవో చెప్పారు. అటువంటివి సైతం పరిశీలించి, చుక్క నీరు నిల్వ లేకుండా చేస్తామని వివరించారు. గురువారం పారిశుధ్య కార్మికులు బృందాలుగా ఏర్పడి పలుచోట్ల ఈ పూడిక తీత పనులు నిర్వహించారు. బిల్ కలెక్టర్ వెంకటేశ్వర రెడ్డి తదితరులు పనులను పర్యవేక్షించారు.

మహిళా సంఘ సభ్యుల శ్రమదానం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల అంబేద్కర్ కాలనీలో నిల్వ చేరి దుర్గంధంగా మారిన మురుగు, వర్షం నీరును జై భీం మహిళా సంఘం సభ్యులు బయటకు పోయేలా శ్రమదానం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కాలనీలో సరైన డ్రైనేజీ లేక ఎక్కడ నీరు అక్కడ చేరి దుర్గంధ వాసన వెదజల్లుతోంది. విషయం తెలుసుకున్న జై భీమ్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దియ్యాల జోజి మేరిని జై భీమ్ మహిళసంఘ సభ్యులతో కలిసి గురువారం కాలనీలో శ్రమదానం చేశారు. పేరుకుపోయిన చెత్త చెదారం, తొలగించారు. ఈ కార్యక్రమంలో జి.ఈశ్వరి, ఎం.జ్ఞాన సుందరి, కె.సునీత, బి బుజ్జి ,డి అక్కమ్మ, బి పద్మ, వై సంధ్య, జి నాగలక్ష్మి, బి దుర్గా తదితరులు పాల్గొన్నారు



రాత్రి డ్యూటీలను వెంటనే రద్దు చేయాలని వినతి

ప్రజాశక్తి - నందిగామ :

గ్రామ రెవెన్యూ సహాయకుల (విఆర్ఎ)కు నిబంధనలకు విరుద్ధంగా వేసిన రాత్రి డ్యూటీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నందిగామ ఆర్డీవో రవీంద్రరావుకు విఆర్ఎలు వినతిపత్రం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఎలకు నిబంధనలకు విరుద్ధంగా విధించిన రాత్రి డ్యూటీలను వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (గ్రామ సేవకుల సంఘం) డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కల శ్రీను, జానకి రామయ్య, గురవయ్య, లక్ష్మి,గోపి,షేక్.జాన్ బి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రవాహం పరిశీలన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ డివిజన్ చందర్లపాడు మండలం కాసరాబాద్ గ్రామంలో కృష్ణానదిలో వరద ప్రవాహాన్ని పరిశీలిం చారు. పడవ ప్రయా ణాలు చేయవద్దని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తహశీల్దార్, ఎంపిడిఒలకు సూచించారు.

ఇండియన్ బ్యాంక్ డిపాజిట్లపై అవగాహన

ప్రజాశక్తి - విస్సన్నపేట :

విస్సన్నపేటలో ఇండియన్ బ్యాంకు వారు డిపాజిట్ల అవగాహన కార్యక్రమం 118 రోజులు ఆయన సందర్భంగా విజయవాడ జోన్ జోనల్ మేనేజర్ అధికారి ఆధ్వర్యంలో గురువారం స్థానిక విసన్నపేటలో ర్యాలీ ద్వారా డిపాజిట్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ మాట్లాడారు. ఏడు బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లల పెంపకంపై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : బిబిబిపి ప్రోగ్రామ్ లో బాగంగా ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్లోబల్ డే ఆఫ్ పేరెంట్స్ బాగంగా తల్లి తండ్రులకి పిల్లల పెంపకం మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి రక్షణ అధికారి వి.దుర్గాప్రసాద్ పిల్లల ఏడు అడుగుల్లో తల్లితండ్రుల పాత్ర చాలా కీలకమని వారి ఆశయాలను అర్థంచేసుకుని వారి భవిష్యత్తుకు బాటలు వేయాల్సిందిగా కోరారు. స్కూల్ హెడ్ మాస్టర్ ఎం.సంతోష్ కుమార్ తెలిపారు. విద్యార్థులు స్కూల్ డ్రాపౌట్స్, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు చూసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు సిహెచ్. మాధవి, ఎస్.కె జాహిదా బేగం పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు జరిగినది. దోమల వల్ల వ్యాపించే వ్యాధులు, ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు నీటి కాలుష్యం వల్ల వ్యాపించే వ్యాధులు, ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డాక్టర్ సయ్యద్ ఫర్వీన్ వివరించారు. ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పర్యవేక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

బుద్ధా వెంకన్న జన్మదిన వేడుకల్లో విషాదం

బ్యానర్ కడుతూ వ్యక్తి మృతి

ప్రజాశక్తి, వన్‌టౌన్ :

బుద్ధా వెంకన్న జన్మదిన వేడుకల్లో విషాదం చోటుచేసుకుంది. బుద్ధా వెంకన్న జన్మదినోత్సవం సందర్భంగా గురువారం బ్యానర్లు కడుతూ విద్యుత్ షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందాడు. తెలిసిన సమాచారం మేరకు విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్డు కేంద్రీయ విద్యాలయం సమీపాన భానునగర్‌కు చెందిన అప్పలనాయుడు (52) కుటుంబం నివసిస్తుంటాడు. బుద్ధా వెంకన్న పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా టిడిపి అభిమాని, బుద్ధా వెంకన్న అనుయాయుడు అప్పలనాయుడు బ్యానర్లు కడుతూ విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందాడు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటికి వెళ్లే దారిలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. అతనికి భార్య, నలుగురు పిల్లలున్నారు. అప్పలనాయుడు మరణించటంతో కుటుంబీకులు శోకచంద్రంలో మునిగిపోయారు. అప్పలనాయుడు మృత దేహాన్ని బిఆర్‌టిఎస్ రోడ్డు సమీపాన ఉన్న కేంద్రీయ విద్యాలయం వద్ద భానునగర్ ప్రాంతంలో ఇంటి దగ్గరకి తీసుకొచ్చినట్టు సమాచారం. విషాదంలో అప్పలనాయుడు కుటుంబం సభ్యులు మునిగిపోయారు. తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన అప్పలనాయుడు మృతి ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ



బోనస్ అందజేస్తున్న మేనేజర్ సత్యనారాయణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: కృష్ణామిల్క్ యూనియన్ గుడ్లవల్లేరు పాల శీతలీకరణ పరిధిలోని పాల ఉత్పత్తిదారులకు 54 లక్షల రూపాయలు బోనస్‌గా పంపిణీ చేస్తున్నట్లు మేనేజర్ తోట సత్యనారాయణ తెలిపారు. మండల పరిధిలోని వేమవరం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘంలో కృష్ణా మిల్క్ యూనియన్ వారి బోనస్ పంపిణీ కార్యక్రమం ఆ సంఘ అధ్యక్షులు అబ్దుల్ బషీర్ అధ్యక్షతన గురువారం జరిగింది. గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ పాల్గొని పాల ఉత్పత్తిదారులకు రూ.61,110 బోనస్ పంపిణీ చేశారు. మేనేజర్ మాట్లాడుతూ సంస్థ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో కృష్ణా మిల్క్ యూనియన్ మరింత అభివృద్ధి పథం లో నడుస్తుందని దానిలో భాగంగా 2024-25 సంవత్సరానికి గాను మొదటి విడత ఏప్రియల్ నుండి జూలై వరకు 4 మాసములకు పది శాతం బోనస్‌గా గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రము పరిధిలో రూ.54 లక్షలు కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో 13 కోట్ల రూపాయలను పాల ఉత్పత్తి దారులకు పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలిపారు. కృష్ణా మిల్క్ యూనియన్ పాల ఉత్పత్తిదారులకు గరిష్ట ధర, ధరవ్యత్యాసం బోనస్ తో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నది అని, పాల ఉత్పత్తిదారుల పశువులకు 20 శాతం ప్రోటీన్ కలిగిన పశుదాణా ను తక్కువ ధరకు, మార్కెట్ కంటే తక్కువ ధరకు మంచి పోషక విలువలు కలిగిన కాల్షియం, మినరల్ మిక్చర్ గోల్డ్ లను అందించడం జరుగుతుంది అని, పశువుల పాల దిగుబడి పెంపొందించాలి అనే లక్ష్యం తో మంచి మేలు జాతి ముర్రా వీర్యం (సేమన్)ను పాల ఉత్పత్తిదారుల పశువులకు అందించుట, ఉచితంగా నట్టలనివారణ డివార్మింగ్ మందులను, అత్యవసర సంచార పశు వైద్య సేవలు అందించడంతోపాటు, క్షీర బంధు, కళ్యాణమస్తు, ప్రతిభ వంటి పథకాలతో పాల ఉత్పత్తిదారుల కు అండగా నిలుస్తున్నది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బసవరాజు, వేతన కార్యదర్శి కృష్ణారావు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి రోడ్డుకు మోక్షమెప్పుడో..!

ప్రజాశక్తి-గన్నవరం: నుండి ఆగిరిపల్లి వెళ్లే రహదారి బీబి గూడెం ఊరిలో మెయిన్ రోడ్డు పరిస్థితి ఇది. ఎర్ర బురదలో జారితే అంతే సంగతి. శివాలయం ముందు మరియు గ్రామ కొత్త కాలనీ సమీపాన మండల ప్రాథమిక పాఠశాల దగ్గర మొన్నటివరకు క్వారీ టిప్పరులు తిరిగి ఏవాహనం వెళ్లే అవకాశం లేనంతగా గుంతలు పడింది. ప్రతి వారం ఇద్దరు, ముగ్గురు చొప్పున తమ వాహనాల నుంచి పడి వారి కాళ్ళ, చేతుల ఎముకలు విరిగి గాయపడ్డారు. ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చినా సంబంధిత అధికారులు ఎప్పటి కప్పుడు ఏదో కారణాలతో తాత్సారం చేస్తున్నారు. ఇదే రహదారిని అనేక పాఠశాలల పిల్లలు, బస్సులు, వాహనాలు తిరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికార్లు తక్షణమే పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



మిద్దె పంటలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-కంకిపాడు: బహిరంగ మార్కెట్లో ఆకుకూరలు, కూరగాయలపై విపరీతంగా పురుగుమందులు చల్లి విక్రయించడం వల్ల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని జిల్లా పరిషత్ సీఈవో ఆనందకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మిద్దెల పైన కూరగాయలు సాగు చేసి ఎరువులు, పురుగు మందులు వాడకుండా సేంద్రీయ పద్ధతిలో సాగు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కరివేపాకు, మునగ వంటి పంటలు కూడా కలుషితమయ్యాయని జాగ్రత్తగా వ్యవహరించి భావితరాల భవిష్యత్తును కాపాడాలని కోరారు. మునగ ఆకు మునగ కాయలు మంచి పోషకాలు ఇవ్వటమే కాకుండా సర్వరోగ నివారణ లాగా పని చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నార్జి ఎండిఓ భాస్కర్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ సుబ్బారావు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా ఉద్యమ వేడుకలు

ప్రజాశక్తి-బంటుమిల్లి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం క్విట్ ఇండియా ఉద్యమ వేడుకలు వైస్ ప్రిన్సిపాల్ దేవ జయరాజు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హిమాలనీ దేవి, జహీదా బేగం, సత్య రాజేష్, జోత్స్న, చలం ప్రసాదు పాల్గొన్నారు.

కేరళ బాధితులకు విరాళాల సేకరణ

ప్రజాశక్తి-గన్నవరం: సిపిఎం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కేరళ విపత్తు బాధితుల సహాయార్థం గురువారం బండారుగూడెం గ్రామంలో విరాళాలు సేకరించారు. గ్రామ నాయకులు బర్రె లెనిన్‌బాబు ఇంటింటికి వెళ్లి విరాళాలు సేకరించగా వచ్చిన రూ. 3,030 సిపిఎం జిల్లా కార్యాలయానికి అందజేశారు.



'పిల్లలపై లైంగిక వేధింపులు' పుస్తకావిష్కరణ



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ ఎస్‌కె అమీనాబీ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు ఎడిటర్స్‌గా వ్యవహరించిన 'పిల్లల లైంగిక వేధింపులు' పుస్తకాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపుల వల్ల కలిగే ప్రభావాలు, దుష్పరిణామాలను వివరించారు. అలాగే లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా రూపొందించిన రక్షణ చట్టాలను వివరించారు. పిల్లల రక్షణను మెరుగుపరిచే సంస్థల గురించి, లైంగిక వేధింపులకు గురైన పిల్లల మానసిక స్థితిని మెరుగుపరిచే పునర్వ్యవస్థీకరణ కేంద్రాల గురించి వివరించారు. ఈ పుస్తకాన్ని స్ప్రింగర్ నేచర్ సింగపూర్ వారు ప్రచురించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్కే అమీనాబీ, డాక్టర్ ఎ లక్ష్మణరావును, యాజమాన్య సభ్యులు కళాశాల చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వి సత్యనారాయణ కో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కొల్లూరుపల్లి రామకృష్ణ, అధ్యాపకులు డాక్టర్ పి.రవిష, డాక్టర్ టి.ప్రశాంతి, డాక్టర్. టి.బాలకృష్ణ, బి.సత్యశ్రీ, వి.వినోద్‌కుమార్, డాక్టర్ సాయిదాత్రి, డాక్టర్ రజని, కె.పరిమళ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రశాంతంగా విద్యా కమిటీ ఎన్నికలు



ఉయ్యూరులో ఎన్నికలను పర్యవేక్షిస్తున్న డిఇఒ

ప్రజాశక్తి-పెదపారుపూడి: స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు సజావుగా జరిగాయని మండల విద్యాశాఖ అధికారులు బొడ్డు శ్రీనివాస్, సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ లు మాట్లాడుతూ మండలంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు 5, అప్పర్ ప్రైమరీ పాఠశాలలు 4, ప్రాథమిక పాఠశాలలు 24 ఉన్నాయని వాటన్నిటికీ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు నిర్వహించి ప్రమాణ స్వీకారం చేయించామని అన్నారు. యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రావెళ్ల వరుణ కుమార్ అధ్యక్షతన ఆ పాఠశాల కమిటీ చైర్మన్ కంభం కవిత, వైస్ చైర్మన్ కేశన శివ నాగబాబులతో ప్రమాణ స్వీకారం చేయించినట్లు ఆయన వివరించారు. **బంటుమిల్లి :** బంటుమిల్లి మండలంలోని 39 ప్రాథమిక, 7 ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో పాఠశాల యాజమాన్యం కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు త్రిపుర సుందరిదేవి, ఎ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ఉంగుటూరు:** మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యాకమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని ఎంఇఒ 2 సాంబశివరావు అన్నారు. గురువారం మండలంలోని 32 ప్రాథమిక, 7 ప్రాథమికోన్నత, 9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఎన్నికలు జరిగాయన్నారు. ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యా కమిటీ ఎన్నికల్లో ఎలుకపాడు గ్రామానికి చెందిన పులి శ్రీనివాసరావు చైర్మన్‌గా, ఉంగుటూరుకు చెందిన తోడేటి రోజా వైస్ చైర్మన్‌గా మరో 24 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. **అవనిగడ్డ:** ప్రభుత్వ పాఠశాలకు నిర్వహించిన ఎస్ఎంసి ఎన్నికలు అవనిగడ్డలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్గా మద్దాల మణిబాబు, వైస్ చైర్మన్గా బొండాడ రుతు ఎన్నికయ్యారు. జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన ఎన్నికల్లో చైర్మన్గా నికిత, వైస్ చైర్మన్‌గా నాగరాజు ఎన్నికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింహాద్రి రవీంద్ర తెలిపారు. ఎన్నికల నిర్వహణను ఎంఈఓ-1 శివశంకర్ శ్యామ్ పర్యవేక్షించారు. ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించామని పాఠశాల హెచ్ఎం జివిఎన్‌బి గోపాల్ తెలిపారు. **మోపిదేవి:** మోపిదేవి ఆశ్రమ పాఠశాలలో జరిగిన స్కూల్ కమిటీ చైర్మన్ ఎన్నికల్లో చైర్మన్‌గా నడకుడిటి నాగమణి, వైస్ చైర్మన్ చెన్ను గంగాధర్, సభ్యులతో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ డి సాగర్ ప్రమాణం చేయించారు. మోపిదేవి మండలంలో ఉన్న 42 పాఠశాలల్లో ఎన్నికలు జరగగా అందులో 40 స్కూల్స్‌లో ఏకగ్రీవం కాగా, ఉత్తర పాలెం ప్రాథమిక పాఠశాల, మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్లో ఓటింగ్ పద్ధతిలో ఎలక్షన్స్ జరిగాయని ఎంఈఓ-1 సాగర్ తెలిపారు. **గన్నవరం:** బాపులపాడు మండలం వీరవల్లి లంక వీరయ్య జడ్పీ హైస్కూల్ నూతన విద్యా కమిటీ చైర్మన్ చంద్ర నాని, వైస్ చైర్మన్ చందు వరలక్ష్మీ కో ఆప్షన్ సభ్యులు గుండపనేని ఉమా వర ప్రసాద్ నందమూరి కృష్ణప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని హెచ్ఎం నిర్మల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అమృతపల్లి సూర్యనారాయణ, ఉప సర్పంచ్ లంక అజయ్ కుమార్, మండాది రవీంద్ర పాల్గొన్నారు. **ఉయ్యూరు:** ముదునూరు జిల్లాపరిషత్ హైస్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్పర్సన్గా మద్దాలి రమేశ్ ఎన్నికయ్యారు. అత్యంత ఉత్కంఠభరితంగా జరిగిన పోటీలో చైర్పర్సన్గా రమేశ్, వైస్ చైర్మన్‌గా చోరగూడి పద్మ ఎన్నికయ్యారు. గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పొలడుగు సత్యనారాయణ, సర్పంచ్ మొవ్వ వెం కట నాగలక్ష్మి, మాజీసర్పంచ్లు జ్ఞానశేఖర్, పల్లపోతు శ్రీనివాసరావు అభినందించారు. చినఓగిరాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చైర్ పర్సన్గా పి.నిర్మలరాజు, వైస్చైర్మన్‌గా వత్సవాయి వెంకటరమణ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. కాటూరు జడ్పీహైస్కూల్ చైర్పర్సన్ యేహోసువ, వైస్ చైర్మన్ కొడాలి సుకన్య, ఆకునూరు ప్రభుత్వపాఠశాల మరీదు శ్రీధర్, పొనుమాటి సునీత, ఉయ్యూరులో ఆరేపల్లి శివసాయిప్రసాద్, కొల్లి విజయలక్ష్మి, పెదఓగిరాలలో బొకి నాల కేజియా, మరీదు వెంకటసుబ్బారావు చైర్పర్సన్, వైస్ చైర్మన్లుగా ఎన్నికయ్యారు. ఉయ్యూరులో కమిటీ ఎన్నికలను డీఈవో తాహెరా సుల్తానా, ఎంఈవో -2 సుధారాణి పర్యవేక్షించారు. **పమిడిముక్కల:** మండలంలో పాఠశాల యాజమాన్యం కమిటీ సమావేశాలు జరిగాయని పమిడిముక్కల ఎంఈఓ 2 శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో పమిడిముక్కల హెచ్ఎం కేశవ నారాయణ, వీరంకి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయత్రి పాల్గొన్నారు. **గూడూరు:** గూడూరు జడ్‌పిహెచ్ స్కూల్లో గురువారం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. తరగతికి ముగ్గురు చొప్పున 24 మంది సభ్యులని, చైర్మన్, వైస్ చైర్మన్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా పోతన కృష్ణారావు, వైస్ చైర్మన్ మెరుగుమల సుకన్యని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు పోతన స్వామి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ఎ బేగ్, మాజీ సర్పంచ్ పోతన రామోజీ పాల్గొన్నారు. **గన్నవరం:** నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలకు గురువారం జరిగిన పాఠశాల విద్యా కమిటీ (తల్లి దండ్రుల) ఎన్నికలలో చొరగుడి ఎస్తేరు సుచరిత ఛైర్మన్ గా ఎన్నికైనారు.అలాగే వైస్ చైర్మన్‌గా తిరివీధి రత్నబాబు ఎన్నికయ్యారు. ఈ మేరకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు నిమ్మగడ్డ రవీంద్ర భవాని ఎన్నిక ఫలితాన్ని ప్రకటించారు.అలాగే 24 మంది సభ్యులు ఎన్నికవ్వగా 8 మంది ప్రత్యేక సభ్యులు నామినేట్ చేయాల్సి ఉంటుంది.



రైతులు పంట నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండల పరిధిలోని బోళ్లపాడు గ్రామంలో జరుగుతున్న ఈ-పంట నమోదును మండల వ్యవసాయ శాఖాధికారి కె.మురళీకృష్ణ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతీ రైతు ఖరీఫ్ -2024 పంట కాలంలో సాగు చేసిన పంట యొక్కపూర్తి వివరాలను పంట రకంతో సహా రైతులు వివరంగా రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా ఈ పంటలో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. కొత్త వరి వంగడాలను సాగు చేసే రైతులకు ధాన్యం సేకరణ సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండటానికి ఈ-పంట నమోదు సమయంలోనే వరి రకం వివరాలను విఏఏకు తెలియజేయాలని తెలిపారు. ధాన్యం సేకరణ, అకాల వర్షాలు, కరువు వల్ల పంటకు నష్టం వాటిల్లిన సందర్భంగా ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా, పంట రుణాలు, ఎరువులు, పురుగుల మందులు కొనుగోలు మరియు రాయితీ తదితర అవసరాలకు ఈ-పంటను ప్రామాణికంగా పరిగణించటం జరుగుతుందన్నారు. కావున రైతులు నాట్లు వేసిన అనంతరం ఆయా రైతు సేవా కేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఏ బి.దిలీప్, రైతులు రావెలపల్లి సతీష్, గొర్రెపాటి రత్నగిరిరావు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ ఫౌండేషన్ ర్యాలీ

ప్రజాశక్తి-గుడివాడ : ఇండియన్ బ్యాంక్ 118వ ఫౌండేషన్ డే సందర్భంగా గురువారం పట్టణంలో బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులతో కలిసి స్థానిక ఇండియన్ బ్యాంక్ నుండి ర్యాలీ (వాక్‌థన్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇండియన్ బ్యాంక్ కృష్ణాజిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ టి.ఎస్ జయవర్ధన్, స్థానిక ఇండియన్ బ్యాంక్ మేనేజర్ పృధ్వీరాజ్‌లు మాట్లాడుతూ ఇండియన్ 118వ ఫౌండేషన్ డే ఈ నెల 15న జరుగుతుందన్నారు. దీనిని పురస్కరించుకుని ఖాతాదారులకు ఇప్పటి వరకు అందించిన సేవలపై, బ్యాంక్ పథకాలపై అవగాహన కల్పించడం, అనంతరం పట్టణంలోని పురవీధులలో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ బ్యాంక్ మేనేజర్లు, ఖాతాదారులు పాల్గొన్నారు.



వయనాడ్ బాధితుల కోసం విరాళాల సేకరణ



వత్సవాయిలో విరాళం అందజేస్తున్న దృశ్యం


జగ్గయ్యపేట నుండి కేరళ తరలిస్తున్న బియ్యం వ్యాను

ప్రజాశక్తి - వత్సవాయి : వయనాడ్ విపత్తు బాధితులకు మండల కేంద్రమైన వత్సవాయిలో గురువారం సిపిఎం నాయకులు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో వయనాడ్ గ్రామాలు వరదలకు కొట్టుకు పోయి అనేకమంది ప్రజలు మరణించారన్నారు. బాధితుల కుటుంబాల్ని ఆదుకోవాలని ప్రజల వద్ద నుండి విరాళాల సేకరణ క్యాంపెయిన్ నిర్వహించారు. సహకరించి బాధితులను ఆదుకోవాలని సిపిఎం నాయకులు ప్రజల్ని విజ్ఞప్తి చేశారు. విరాళాలు సేకరించగా రూ.10,330లు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్ ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు, పెంటి కోటేశ్వరరావు, బి.రాము, వెంకటరత్నం, కూరపాటి వెంకటి తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు కేరళ బాధితుల కోసం రూ.5వేలు విరాళంగా వారి కుమారుడు, కోడలు చేతుల మీదుగా అందజేశారు. పెంటి కోటేశ్వరరావు, బి.రాము, వెంకటరత్నం, కూరపాటి వెంకటి, కే రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : పట్టణంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కేరళ వరద బాధితులకు రైస్‌ను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సోదరుడు శ్రీరాం సాయి ప్రసాద్ రైస్ తరలిస్తున్న వాహనానికి జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చక్కా సుధాకర్, రామారావు, వంశీ కృష్ణ, రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జగ్గయ్యపేట : కృష్ణానదికి పెద్ద ఎత్తున వరద ప్రవాహం రావడంతో జగ్గయ్యపేట ప్రాంతంలోని కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రామాల్లో తహశీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. ముక్త్యేశ్వరపురం, రావిరాల, వేదాద్రి గ్రామాల ఒడ్డుప్రాంతాల వద్ద రెవెన్యూ సిబ్బందిని నియమించారు. అదేవిధంగా వేదాద్రి, ముక్త్యేశ్వరపురం గ్రామాల వద్ద పడవలను వేయకుండా నిలిపివేసి, ప్రజల రాకపోకలను కూడా నిషేధిస్తూ ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. కృష్ణానదికి పెద్దఎత్తున నీటి ప్రవాహం ఉన్నందున ప్రజలు ఎవరు అటువైపు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వీఆర్‌ఒలను ఆదేశించారు. సమీప గ్రామాల వద్ద పోలీస్ సిబ్బందిని కూడా ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆనంద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గగుడి కళావేదికపై నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి, వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గగుడి కళావేదికపై గురువారం జరిగిన నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. విజయవాడ నటరాజ రామకృష్ణ ఆర్ట్స్ అకాడమీ బందంచే నిర్వహించిన ఆంధ్ర నాట్య నత్య ప్రదర్శనలు యాత్రికులనుఆకట్టుకున్నాయి.

టూటౌన్ సిఐగా కొండలరావు

ప్రజాశక్తి, వన్‌టౌన్ : టూ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సిఐ)గా ఎస్. కొండలరావు గురువారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇప్పటివరకూ ఇక్కడ సిఐగా పనిచేసిన గణేష్‌ను బదిలీ చేయటంతో ఆయన స్థానంలో కొండలరావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.





దుర్గమ్మను దర్శించుకున్న బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు

ప్రజాశక్తి, వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను ప్రముఖ భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి (పలు ఒలంపిక్, ప్రపంచ స్థాయి పతకాల విజేత) పి.వి.సింధు గురువారం కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేశారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కె ఎస్ రామారావు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

వినూత్నంగా శామ్‌సంగ్ సాల్వ్ టుమారో కార్యక్రమం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్మార్ట్ ఫోన్లలో అగ్రగామిగా ఉన్న శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టు మారో పోటీలను నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి శంకర్ శ్రీనివాసన్ ఒక ప్రకటనలో తెలిపారు. శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టు మారో అనేది యువతకు వినూత్నమైన పరిష్కారాల ద్వారా సానుకూల మార్పును ప్రభావితం చేయడానికి అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుం దన్నారు. ఇందులో భాగంగానే యువతకు వివిధ కార్యక్రమా లను నిర్వహిస్తుందన్నారు. దీని నిర్వహణ కొరకు ఒక కొత్త డిజిటల్ కమ్యూనిటీని కూడా ప్రారంభించినట్లు తెలిపారు. శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని వినూత్నమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

విద్యుత్ ఆస్తులు అదాని సంస్థకు కేటాయింపును విరమించుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ సంస్థ ఆస్తులు ఆదాని సంస్థకు కేటాయించడం ప్రభుత్వం విరమించుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకు సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ వెంకటేశ్వర్‌రావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ సంస్థ ఆస్తులను ఆదాని సంస్థకు కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోకపోతే ఉద్యమించాల్సి వస్తోందని వారు హెచ్చరించారు. రాష్ట్రంలో ఆదాని సంస్థతో రహస్య ఒప్పందాలు చేయడాన్ని, సంస్థ ఆస్తులు అదాని సంస్థకు కేటాయించడాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, తక్షణమే ఆ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ కాలంలో విద్యుత్ సంస్థను అదాని ఎనర్జీ సొల్యూషన్స్ (అదాని సంస్థ)తో చేసిన రహస్య ఒప్పందాలను టిడిపి ప్రభుత్వం కూడా కొనసాగించడం సమంజసం కాదని అన్నారు. అదాని సంస్థతో రహస్యంగా చేసుకున్న ఒప్పందాలను బహిర్గతం చేసి రద్దు చేయాలన్నారు. గుణదల జిల్లా స్టోర్స్ ఆవరణలో ఉన్న 5 అంతస్తుల భవనంలోని 3వ అంతస్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్స్ డివిజన్ కార్యాలయాన్ని, టిఆర్‌ఇ సబ్ డివిజన్ కార్యాలయాలను అకస్మాత్తుగా ఖాళీ చేయించి, అదాని ఎనర్జీ సొల్యూషన్స్‌కు కేటాయించడంతో ఈ సంస్థ కార్యకలాపాలు శరవేగంగా ప్రారంభించిందన్నారు. విద్యుత్ సంస్థల ఆస్తులు అదాని సంస్థకు కేటాయించడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. సంస్థలో జరుగుతున్న ఈ అనుహ్య పరిణామాలు, విద్యుత్ యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలు ఉద్యోగులను అభద్రతా భావానికి గురి చేస్తున్నాయని పేర్కొన్నారు.

నిండిన చెరువులు... ఆయకట్టు రైతుల్లో ఆనందం...

ప్రజాశక్తి - కంచికచర్ల : మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కంచికచర్ల మండలంలో చెరువులు, కుంటలు నిండు కుండలా మారాయి. కంచికచర్ల, పరిటాల, పేరకలపాడు గ్రామాల పరిధిలో గల సాగునీటి చెరువులు గురువారం ఉదయానికి పూర్తిగా నిండి కళకళలాడుతున్నాయి. ఈ ప్రాంతంలో కురిసిన వర్షాలకు తోడు, ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి పొర్లాయి. మండల పరిధిలో గల నక్కలవాగు, తోళ్లవాగు, లక్ష్మయ్య వాగు, కూచి వాగుకు భారీఎత్తున వరద చేరిన విషయం తెలిసిందే. తోళ్లవాగు, నక్కలవాగు ప్రవాహానికి కంచికచర్లలో జాతీయ రహదారి పక్కన గల కంచలమ్మ చెరువు పూర్తిగా నిండి జలకళను సంతరించుకుంది. సుమారు 250 ఎకరాల విస్తీర్ణం గల కంచలమ్మ చెరువు ఏటా కొంత ఆక్రమణకు గురైంది. కేవలం 150 ఎకరాలు మాత్రమే చెరువు విస్తీర్ణం ఉంది. చెరువు నిండటంతో ఆయకట్టు పరిధిలో వరినారుమడులు కళకళలాడుతున్నాయి. ఈ ఏడాది చెరువు ఆయకట్టు పరిధిలో వరిసాగు ఆశాజనకంగా ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పేరకలపాడు చెరువు పూర్తిగా నిండింది. మరో వారం పదిరోజుల్లో వరినాట్లు పూర్తవుతాయని రైతులు అంటున్నారు. పొలాల్లో నీటి కుంటలు నిండాయి.



జిల్లా వ్యాప్తంగా ఎస్‌ఎంసి ఎన్నికలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఏపి ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమోక్రటిక్ జగ్గయ్యపేట డివిజన్ (జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాలు) జనరల్ బాడీ సమావేశం గురువారం పట్టణంలోని రావూస్ స్కూల్‌లో నిర్వహించారు. ఎపిపిఎస్ఎ డెమోక్రటిక్ ఛైర్మన్ గొల్లపూడి మోహనరావు, జిల్లా అధ్యక్షులు మల్లెల వెంకట శ్రీనివాసరావు, ఎన్నికల ఇంచార్జి శ్రీనివాసరావు, మహిళా ఛైర్పర్సన్ తన్నీరు సుధారాణిల ఆధ్వర్యంలో డివిజన్ ఎలక్షన్స్ నిర్వహించారు. **నందిగామ :** తల్లిదండ్రులు లేకుండా అధికార పార్టీ నాయకులు, పోలీస్ పహారాలో పాఠశాలల్లో తల్లిదండ్రుల కమిటీ ఎన్నికలు నిర్వహించటం విచారకరమని ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గంలో కొన్ని పాఠశాలలు ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాల నిర్వహణ కమిటీ ఎన్నికల తీరును గురువారం పరిశీలించారు. మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని అధికారులను కోరారు. **వీరులపాడు :** 42 పాఠశాలకు స్కూల్ యాజమాన్య కమిటీ ఎన్నికల జరగ్గా జుజ్జూరు జిల్లా పరిషత్ పాఠశాల ఎన్నిక కోసం పూర్తి కాకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి కెనడి పాల్ తెలిపారు. **ఏ కొండూరు :** మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం కస్తూరిబా గాంధీ విద్యాలయం ఆశ్రమ పాఠశాలలో గురువారం జరిగిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. **విస్సన్నపేట :** మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన విద్యా కమిటీ ఎన్నికలు నిర్వహించారు. అన్ని పాఠశాలలో ఏకగ్రీవంగా ఛైర్మన్స్ విభాగం నుండి సభ్యుల వరకు ఎటువంటి వివాదం లేకుండా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. **ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం జెడ్పీహెచ్‌ఎస్ నంద ఎస్ఎంసి కమిటీ ఎలక్షన్లలో ఛైర్మన్ లుగా ఇర్ల కామేశ్వరరావు, వైస్ ఛైర్మన్ గా పద్మ కుమారిని ఎన్నుకోవడం జరిగింది. ఇబ్రహీంపట్నం పోలీస్ వారి సహకారంతో ఎస్ఎంసి కమిటీ ఎలక్షన్స్ సజావుగా జరిగాయని హెచ్ఎం సంతోష్ కుమార్ తెలిపారు. **తిరువూరు :** తిరువూరు మండలంలో విద్యా కమిటీ ఎన్నికలు ప్రశాం తంగా జరిగినట్లు మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణ తెలిపారు. మొత్తం 64 మండల పరిషత్, మండల పరిషత్ ప్రాథమికోన్నత, ఉన్నత, ఎయిడెడ్ పాఠశాలలు, ఉండగా ఎయిడెడ్ పాఠశాల మినహా అన్ని పాఠశాలల్లో ఎన్నికలు జరిగాయని తెలిపారు. **మైలవరం :** పాఠశాలలో జరుగుతున్న తల్లిదండ్రుల కమిటీ ఎన్నికలు విద్యార్థుల తల్లిదండ్రులు లేకుండానే అధికార పార్టీ నాయకులు సిఫార్సు మేరకే ఎన్నిక వుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు ఆరోపించారు. **కంచికచర్ల :** పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎంఇఒ బి.బాలాజీ తెలిపారు.

తహశీల్దార్‌ను కలిసిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - విస్సన్నపేట : నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కె.లక్ష్మీ కళ్యాణిని గురువారం సిపిఎం మండల కమిటీ నాయకులు విస్సంపల్లి నాగరాజు, మేకల జ్ఞానరత్నం, ధనమ్మ పులిబళ్ళ ఏడుకొండలు అప్పారావు తాత కుంట్ల జనసేన గ్రామ అధ్యక్షులు పరసా సతీష్ కుమార్ కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలోని గంపలగూడెం మండలం మేడూరులో గురువారం అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ పీ అశోక్ అదుపులోకిలోకి తీసుకున్నారు. గ్రామానికి చెందిన గవరాజు నాగరాజు 48 తెలంగాణ మద్యం సీసాలను తరలిస్తుండగా ఆటోతో సహ స్వాధీనపరుచుకున్నారు. నాగరాజుతో పాటు గతంలో పాత నేరస్తుడు తోట సుబ్బారావును గంపలగూడెం తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సిఐ తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - విస్సన్నపేట : తెల్లదేవరపల్లి పిహెచ్‌సి పరిధిలో విస్సన్నపేట-2 సచివాలయం కమ్మటూరు ఏరియా పాలకేంద్రంలో మండల ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. భాగంగా ఆశ వర్కర్లు ఏరియాలోని ప్రజలకు ఫీవర్ సర్వే డ్రైడే ఫ్రైడే పై జ్వరాలపై అవగాహన కల్పించి జ్వరాలు వున్నవారికి మెడికల్ క్యాంపు దగ్గరకు పంపించి వాటికి సంబంధించిన పరీక్షలు మందులు పంపిణీ చేశారు. వార్డు మెంబర్ ఎన్.వెంకటరావు, ఎన్.సురేష్ మహిళ పోలీస్, భవాని ఎడపల్లుడుబ్బు, ఎన్.పద్మావతి, వైద్య సిబంది సిహెచ్.సంధ్య, ఎఎన్ఎమ్ సుభద్ర, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

తెల్లదేవరపల్లి గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు

ప్రజాశక్తి - విసన్నపేట : విస్సన్నపేట మండల తెల్లదేవరపల్లి పిహెచ్‌సి పరిధిలో తెల్లదేవరపల్లి పంచాయతీ పరిధిలో డిఎంహెచ్ఒ సుహాసిని ఆదేశాలు మేరకు మండల ఆరోగ్య అధి కారి శ్రీనివాసరావు సమక్షంలో ఫాగింగ్, పైరిత్రం పిచికారి చేయడం జరి గింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి, రాయల సురేష్ , బాబా వలి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : తూర్పు ఇబ్రహీంపట్నంలోని ఒక అపార్టుమెంట్ ఎదుట పెంట్ హౌస్‌లో అరుగురు యువకులు గంజాయి సేవిస్తున్నట్లు పక్కా సమాచారంతో ఇబ్రహీంపట్నం పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. గంజాయిని స్వాధీనం చేసుకుని, ఆరుగురిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మైలవరం : జి.కొండూరు పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న కొనపరెడ్డి కృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో మైలవరం సర్కిల్ సిఐ కిషోర్ బాబు రూ 20, వేలు, ఎస్సై షబ్బీర్ అహ్మద్ 20 వేలు, సిబ్బంది 90 వేలు, మైలవరం, రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ సిబ్బంది 30 వేలు, రూ. 27 వేలు, మొత్తం కలిపి రూ..1.87.000ను సిఐ కిషోర్ బాబు చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. వారి కుటుంబానికి పోలీస్ శాఖ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైలవరం జి కొండూరు రెడ్డిగూడెం సిబ్బంది పాల్గొన్నారు.